THE ANDHRA PATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
వ్యాఖ్యాన కర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెలరు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 303 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO గురువారం 7-2-1952 వెల 1 అణా హాలి 0 1-2

నేడే మద్రాసు మంత్రివర్గం రాజీనామా : ముఖ్యమంత్రి ప్రకటన

బ్రిటిష్‌రాజు 6-వజార్జి మరణం

ఆసియా, దూరప్రాచ్య దేశాల్లో తీవ్ర వ్యవసాయికసంస్కరణలు అవసరం

సమతి ఉపసంఘ తీర్మానం

రంగూన్, ఫిబ్రవరి 5 ఆసియా రాజ్యాలలోను, దూరప్రాచ్యరాజ్యాలలోను తీవ్రమైన వ్యావసాయిక సంస్కరణలు అమలు జరపవలసి వుంటుందన్న విషయాన్ని గూర్చి ఆసియా రాజ్యాల తాలూకు సమితి ఆర్థికసంఘంలో అమెరికా రష్యాలు కలిసి ఆమోదించాయి

ఇంతకుముందు ఈ సభలో ప్రపంచ ఆహారవ్యవస్థ ప్రతినిధి ప్రపంచ ఆహార స్థితి ఎట్టి విషమ స్థితులకు లోనయి వున్నది వివరించిచెప్పారు ముఖ్యంగా దూరప్రాచ్య రాజ్యాలలో ఈ వ్యవహారం మరీ అధ్వాన్నంగా వున్నదని ఆయనచెప్పారు ప్రతిదేశమూ ఆహార ధాన్యోత్పత్తిని అధికం చేయాలని ప్రయత్నిస్తూనే వున్నది అయితే, ఈ అన్ని దేశాలుగూడా తాము నిర్ణయించుకున్న ప్రమాణాలను అనుసరించి, అంతిపంటా పండించినా, ఆహారం తగినంత ఉత్పత్తికాదు రష్యాను మినహాయించి, తిక్కిన ప్రపంచంలో ఆహారోత్పత్తి యుద్ధాత్పూర్వంకన్నా 9% పంట ఎక్కువపండింది అయితే, దీనితోపాటు జనాభా అంతకన్నా ఎక్కువగా పెరిగింది అప్పటికన్నా ఇప్పుడుప్రపంచం జనాభా 18%ఎక్కువైంది అని ఆయన వివరించేశారు

పరిస్థితి ఈ విధంగా ఉపమించకుండా వుండాలంటే ఏమిచెయ్యాలో ఆయన ఒక సూచనగూడా చేశారు ఆ సూచన చతుర్థ మార్గాలలో కూడి వుంది (1) వ్యవసాయాభివృద్ధికి గాను పంచవర్ష ప్రణాళికలు రచించి అమలు జరపాలి (2) సేద్య విధానాలలో ఉన్నతిమైన మార్పులను ప్రవేశపెట్టాలి (3) వ్యవసాయక సంస్కరణములను అమలుజరపాలి (4) ధరల ప్రమాణం స్థిరంగా వుంచేటట్లు చూడాలి ఈపథకాన్ని అమలుజరపడంలో ప్రపంచ ఆహారవ్యవస్థ అన్ని రాజ్యాలకు తోడుపడుతుంది

అనంతరం అమెరికా తన తీర్మానాన్ని ప్రతిపాదించింది బర్మా దీనికి ఒక సవరణ తెచ్చింది ఆ సవరణతో ఈ తీర్మానం అంగీకరించ బడింది

నిద్రలో ప్రశాంతంగా జీవిత సమాప్తి

లండన్, ఫిబ్రవరి 6 బ్రిటన్ రాజు ఆరవ జార్జి నేటి ఉదయం మరణించారు

2 వ పేజీ చూడుడు

బ్రిటిష్ కార్మికపక్ష నాయకత్వం

కన్సర్వేటివ్‌పార్టీ ప్రచారఖండన

లండన్, ఫిబ్రవరి 5 "కార్మికపక్షనాయకత్వం త్వరలో మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయంటూ కన్సర్వేటివ్ పార్టీవారు పాగిస్తున్న ప్రచారంలో కొంతమాత్రం సత్యం లేదని కార్మికపక్ష పత్రిక డైలీహెరాల్డ్ ఈ వేళ వ్రాసింది అట్లీ మారిజన్లను జాయకత్వంనుంచి తొలగించడానికి చెవాన్ తన అనుచరులతో కుట్రలు పన్నుతున్నాడనీ, క్రిందటి ఆదివారం వాడు చెవాను అనుయాయులంతా ప్రహసనంగా సమావేశం అయి ఏవో కుంతంత్రాలు జరిపారనీ, ఒక వదంతి బయలుదేరింది ఇది కేవలం కార్మికపక్షంలో చీలికలు పుట్టించడానికి టోరీలు బయలుదేరదీసిన అపప్రచారం అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది

మార్చి 14 న గవర్నర్ల సభ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 గవర్నర్లు, రాజప్రముఖుల వార్షిక సమావేశము మార్చి 14, 15 తేదీలలో జరుగుతుందని రాష్ట్రపతి భవనమునుండి ప్రకటన వెలువడింది అధ్యక్షుడు అగ్రాసనాధిపత్యం వహిస్తారు ప్రధాని, మరి కొందరు మంత్రులు సభకు హాజరవుతారు

ఓటమికి నిరాశచెందక అధికోత్సాహంతో కాంగ్రెస్ సేవచేయాలి

ఎన్నికల్లో పరాజయం పొందిన కాంగ్రెస్ అభ్యర్థులకు పండిట్ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 - ఎన్నికలలో వీగిపోయిన కాంగ్రెసువారు తమ ఓటమికి దిగులుచెందక, ఇతోధికమైన ఉత్సాహంతో కాంగ్రెసు సంస్థకు సేవచేయాలని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడు పండిత నెహ్రూ ఉద్బోధించారు

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సెంట్రల్ హాలులో జరిపిన సమావేశంలో ఆయన పై విధంగా చెప్పారని తెలుస్తున్నది

కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో తాను మహావేగంగా దేశంలో అంతటా చేసిన పర్యటనను సమీక్షిస్తూ సామాన్యప్రజల రాజకీయ చైతన్యాన్ని ఆయన ప్రశంసించినట్లుగూడా తెలుస్తున్నది పార్లమెంటు ఆఖరి సమావేశం గురించి ప్రసంగిస్తూ, ఏ సందర్భంలో అయినా ఇప్పటి సమావేశాన్ని మార్చి నెలలోగా సమాప్తం చేయాలని ప్రభుత్వం కోరుతున్నట్లు ఆయన చెప్పారట ఇండియా అగ్యాత్మని ప్రసంగం పై ఏ తేదులలో చర్చ జరిగేది ఇంకా నిర్ణయం కాలేదు

కాంగ్రెసు సంస్థలో చీలికలు, వర్గ విభేదాలు ఏర్పడకుండా చూడాలనీ, కాంగ్రెసు సంస్థను బలపరిచే నిమిత్తం కాంగ్రెసువారులంతా సమైక్యంకావాలనీ కాంగ్రెసు అధ్యక్షుడు ఉద్బోధించారట.

భారత నౌకాదళ ఉప సర్వ సేనాని రాక

బొంబాయి, ఫిబ్రవరి 5 భారత నౌకాదళ ఉప సర్వసేనాపతిగా నియమింపబడిన కమొడోరు ఫ్రెంచి తన భార్యతోను, ముగ్గురు పిల్లలతోను బ్రిటన్‌నుండి నేడు బాంబాయికి వచ్చారు బొంబాయి ప్రధాన నౌకాధికారి కమొడోరు టెయిలర్ హోటల్ వేదికలో వారికి స్వాగతం చెప్పారు కమొడోరుఫ్రెంచి ఉప సర్వసేనాపతిగా వుండడం మాత్రమే గాక భారత నౌకాదళానికి చీఫ్-ఆఫ్-స్టాఫ్ గాగూడా వుంటారు ఈవారం తమున ఆయన కమొడోర్ దూరంనుండి అధికారం స్వీకరిస్తారు

కమొడోరుఫ్రెంచి రెండు ప్రపంచ యుద్ధాలలోను బ్రిటిషు నౌకాదళంలో పనిచేశారు భారత మహాసముద్రంలో అనేక సంవత్సరాలు ఆయన 'ఎస్ ఎస్' 'వార్‌ఫోల్డ్,' 'ఎచ్ ఎం ఎస్ బోకిన్స్' అను యుద్ధ నౌకలకు అధిపతిగావున్నారు 1949 సం॥ముగ ఆయన ఉద్యోగమునుంచి విరమించుకొన్నప్పటికి భారత నౌకాదళంలో ఈ ఉద్యోగానికి నియమించబడేటంతవరకు బ్రిటిష్ అడ్మిరాలిటికి (నౌకాశాఖ) హైడ్రోగ్రాఫర్ గావున్నారు అడ్మిరల్ ఫ్రెంచి రెండు సంవత్సరాలు ఉద్యోగంలో వుంటారు

నెగ్గిన మంత్రులతో శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షతన అజ్ఞాయితీ ప్రభుత్వం

శాసనసభలమార్చి సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదన: ఆర్థిక మంత్రి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 6 'మా మంత్రివర్గం రాజీనామా ఇవ్వవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గంనుంచి ఉత్తర్వులు వచ్చినవి నేను,నా సహచరులైన మంత్రులవద్ద నుండి రాజీనామాలను తీసుకుంటున్నాను రేపు సాయంత్రం 3-45 గంటలకు రాజభవనంలోగవర్నరుగారికిసమర్పిస్తాను ఆపైఏర్పాటు వారేమి చేస్తారో నేను చెప్పలేను ' అని మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామిరాజాగారు నేడు సెక్రటేరియట్‌లో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు

ముందు ఏర్పాటు సంగతి ఏమని అడిగా "అది గవర్నరుగారికి సంబంధించిన వ్యవహారం" అని ముఖ్యమంత్రి బదులు చెప్పారట మరి మీరేమి సలహా ఇస్తున్నారు అనగా "రాజీనామా ఇవ్వడంలో నాపని ముగుస్తుంది " అని కుమారస్వామిరాజాగారు అన్నారు

అంతిటితో మీ పాధ్యత సాంతం గాదుగదా అని అడిగా" ఒక్కరోజు పాటు ఓపికపట్టలేరటండి" అని ముఖ్యమంత్రి అనుపయించారు

మరి గవర్నరుగారు మిమ్మల్నే మంత్రివర్గాన్ని కొంతకాలం కొనసాగించమని అంటే మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రి "వారు అడిగినప్పుడు, నేను ఆలోచించి వారి నిర్ణయాన్ని తెలియజేస్తాను" అని సమాధాన మిచ్చారు

కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారు పంపిన సూచనల స్వరూపం ఏమిటంగా "అది మీరు అడగరాదు నేను చెప్పరాదు" అన్నారు స్పష్టమైన సూచనలు కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారు తమకు ఇచ్చారనీ, ఆప్రకారం తాము వర్తిస్తామనీ అన్నారు

గవర్నరుగారు మిమ్మల్నే మంత్రివర్గాన్ని కొనసాగించమంటే మీరు పాగించడానికి సమాయత్తమై ఉన్నారా అన్న ప్రశ్నకు తాము సమాధానం ఇవ్వజేలేదని ఒక పత్రికా ప్రతినిధి అడిగా "అలులేదు, చూలులేదు, కొడుకు పేరు పోచిలింగం అన్నట్లు ఉంది మీ ప్రశ్న అని" ముఖ్యమంత్రి అన్నారు

ముఖ్యమంత్రి ప్రక్కనే ఉన్న

(2-వ పేజీ చూడుడు)

"హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లు నెగ్గితీరాలి"

అంతవరకూ స్త్రీలు కృషి చేస్తారని భారత మహిళా సభాధ్యక్షురాలి ఉద్ఘాటన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాద్, ఫిబ్రవరి 5 హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లు శాసనమయేటంతవరకూ దేశంలో స్త్రీలు కృషిచేస్తూ ఉంటారని అఖిల భారత మహిళా సభాధ్యక్షురాలు శ్రీమతి హేవాసేన్ నేడిక్కడ ఉద్ఘాటించారు

నేటి పాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ఆమె ఈ హెచ్చరిక చేశారు

"స్త్రీలకు పురుషులతోపాటు సమాన హక్కు లున్నవని రాజ్యాంగంలో చెప్పినంత మాత్రాన, స్త్రీలు ఆ సమాన హక్కులు అనుభవిస్తున్నట్లుకాదు ఈ సూత్రాలను అన్నిచోట్ల అమలు జరిగేట్లు చూసే బాధ్యత అందరు స్త్రీ పురుషులమీదనూ ఉన్నది హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లును శాసనం చేయిస్తానని వాగ్దానం చేసిన కాంగ్రెసుపార్టి తిరిగీ కొత్త పార్లమెంటు ఏర్పడగానే, తన వాగ్దానాన్ని నిలుపుకుంటుందని ఆశిస్తున్నాను" అని ఆమె అన్నారు

"రాజ్యాంగంలో చెప్పబడిన సమాన హక్కులన్ని అమలు జరిగిన తరవాతి కూడా, అఖిల భారత మహిళాసభ అవసరం ఉంటుంది ప్రపంచ మంతటా అల్పసంఖ్యాకులే తమ హక్కులను కాపాడుకు నేందుకు సంస్థలను ఏర్పాటుచేసుకుంటారు స్త్రీలు ఖచ్చితంగా అల్ప సంఖ్యాకులని చెప్పటానికి వీలు లేకపోయినప్పటికీ, వారికి చాలా చిక్కులు ఉన్నవి

హిందూన్యాయశాస్త్ర సవరణ బిల్లును విమర్శించేవారు అచ్చగా హిందువులకు మాత్రమే శాసనం ఎందుకు చేయాలని ప్రశ్నిస్తున్నారు ఆబిల్లును ప్రతిపాదించటంలో ఉద్దేశ్యం మొట్టమొదట అధిక సంఖ్యాకవరానికి అన్యాయంపజేస్తే, అల్పసంఖ్యాకు లందరికి కూడా అదిమార్గదర్శకం అవుతుందనే

చైనాలో (ఈమె ఇటీవలే సదచైనాలో పర్యటించివచ్చింది) అసలు చైనీయ జాతికే వివాహాలపట్టం ప్రవేశపెట్టబడ్డది దేశంలో ఉపజాతులకు దానిని నిర్బంధంచేయలేదు అచటంవల్ల చైనీయ వర్గ స్త్రీలకు మేలుకలుగుతున్నదని చూసినతరవాతి, అల్పసంఖ్యాక వర్గాల స్త్రీలు తమకుతామే అవటాన్ని తమకు కూడా వరింపజేయాలని కోరారు ఇప్పుడు చైనాలో స్త్రీపురుషులు కేవలసిద్ధాంతాలలోనే కాక, ఆచరణలో కూడా సర్వవిధాలా సమానంగా ఉన్నారు

ప్రస్తుతం దేశంలో ప్రధానసమస్య జనాభా పెరుగుదల ఈసమస్యను పరిష్కరించే నిమిత్తం అఖిల భారత మహిళాసభ ఒకకమిటీని ఏర్పాటు చేసింది

ధన్వంతి రామారావుగారు మాటాడుతూ దేశంలో పరిశుభ్రతను ఖరీదైన స్త్రీలకు ప్రత్యేక సంస్థ ఉంటే తప్పదని అన్నారు

హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి ఆర్ ఎస్ బాయ్ గారు మాట్లాడుతూ, దేశం స్వతంత్ర మైనది కనుకనూ, రాజ్యాంగం స్త్రీలకు సమానహక్కులు ఇచ్చింది కనుకనూ ప్రత్యేకంగా స్త్రీల సంస్థలు ఉండవలసిన అవసరంలేదన్నారు దేశానికి కావలసింది ఐక్యతేనని, స్త్రీ పురుషులు కలిసిపనిచేయాలనీ ఆయన అన్నారు

పూనాలో వార్షిక సమావేశం

అఖిల భారత మహిళాసభ స్థాయి సంఘం నేడిక్కడ హేవాసేన్ గారి అధ్యక్షతన సమావేశమై, ఈ తడవ వార్షిక మహాసభను పూనాలో జరపటానికి నిశ్చయించింది అఖిల భారత మహిళాసభ ఏర్పడి 25 సం॥అయింది కనుక ఈసమావేశంలో రజతోత్సవాన్ని జరపటానికి, 1927 నుంచి మహిళాసభ సేవను వివరిస్తూ ఒక గ్రంథాన్ని ప్రచురించటానికి స్థాయి సంఘం నిశ్చయించింది

స్థాయి సంఘం రేపుకూడా సమావేశమవుతుంది

కమ్యూనిస్టురాజ్యాలలోని అమెరికన్ రాయబార కార్యాలయాల మూసివేత: త్వరలో నిర్ణయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 తూర్పు యూరపు రాజ్యాలలోని అమెరికన్ రాయబార కార్యాలయాలు మూసివేయడంపై ఒక నిర్ణయానికి వచ్చేనిమిత్తం అమెరికా ప్రభుత్వం ఆయా దేశాలలోని అమెరికన్ రాయబారులను పారిస్‌లో సమావేశపరచవచ్చునని నేడిక్కడ తెలుస్తున్నది

ఏ సందర్భంలో సైనా కమ్యూనిస్టు రాజ్యాలతో సంబంధాలు సంపూర్ణంగా తెగతెంపులు చేసుకోనకుండా ఉండడానికిగాను మాస్కోలోని రాయబార కార్యాలయాన్ని మాత్రం మూసివేయడం జరుగదని కూడా తెలుస్తున్నది

పోలెండు, చెకోస్లావాకియా, హంగరీ, రుమేనియాలలో అమెరికా రాయబార కార్యాలయాలు ఉన్నవి మార్చి నెల మొదటి వారంలో ఆ రాజ్యాలలోని రాయబారులను పారిస్‌లో సమావేశపరచడానికి శాశ్వతంగా నిర్ణయం జరిగినదట

కొరియా విషయంలో కొత్త ఒడంబడిక లేమీ జరుగలేదు

వాషింగ్టన్ సంప్రతింపులపై ఈడెన్ ప్రకటన బ్రిటిష్‌ప్రభుత్వ చైనావిధానంపై అట్లీ తీవ్రవిమర్శ

లండన్, ఫిబ్రవరి 5 ప్రధానమంత్రి చర్చిల్‌కు, అధ్యక్షుడు ట్రూమన్‌కు కొరియా విషయమై కొత్త ఒడంబడిక లేవీ జరగలేదని విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ కామన్సుసభలో ఈవేళ స్పష్టం చేశారు

"కొరియాలో కమ్యూనిస్టులు యుద్ధ విరమణ ఒడంబడికను ఉల్లంఘించే పక్షంలో బ్రిటన్ అమెరికా మొదలైన మిత్రరాజ్యాలన్నీ తక్షణమే సంప్రతింపులు జరుపుకోవాలనిమాత్రం ఉభయులూ అంగీకరించుకున్నారు ఇలా నిశ్చయించుకోవటాన్ని కూడా ఒక కొత్త ఒడంబడికక్రింద లెక్కపెడితే తప్పలేకపోతే ఉభయులకుఅటువంటి దేమీ జరగలేదనే చెప్పాలి " అనంతరం, బర్మాలోని చైనా జాతీయపై వ్యాల విషయం ఎత్తుకొని ఈచైనీయులు బర్మా ప్రభుత్వానికి ఒక సమస్యగా తయారయాయనే విషయం తాను లేదనీ ఈ చిక్కు విడదీయటానికి బ్రిటన్ తాను చేయగలిన సహాయం అంతా చేస్తుందనీ, ఈడెన్ అన్నారు ఈ విషయమై దర్యాప్తుజరపడానికి ఐక్యరాజ్యసమితి ఒక చిన్న కమిషన్‌ను నియమించవచ్చునని కూడా ఆయన సూచించారు

ఆయన ప్రసంగంలోని మరికొన్ని విశేషాలివి "ఈనాడు యుద్ధవిరమణమునుపు వున్నంతగా లేదు ఇందుకు అనేక కారణాలు వున్నాయి మొదటిది, పాశ్చాత్యరాజ్యాలు తమ సైనికబలాన్ని అనుక్షణం వృద్ధి చేసుకుంటూ వుండటం, రెండవది, ఐక్యరాజ్య సమితిలో వాదోపవాదాల తీవ్రత ఇదివరకటికన్నా కొత్త తగ్గటం

(2 వ పేజీ చూడుడు)

జర్మనీ, ఫ్రాన్సుల విభేదాలు

అమెరికా విదేశాంగమంత్రి పరిష్కార ప్రయత్నం

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 "జర్మనీతో పశ్చిమ రాజ్యాలకు ఉన్న సంబంధాలను సమీక్షిస్తూ అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్ ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్ట్ షూమాన్‌కు ఒక లేఖ పంపారు.

పార్ ధనితవ్యయము, యూరపియన్ సైన్య నిర్మాణాలపై ఫ్రాన్స్, జర్మనీలకు ఏర్పడిన విభేదాలు తొలగించే ప్రయత్నంలో ఏచిసన్ ఆలేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది

యూరపియన్ సైన్య స్వరూప నిర్ణయము, ఈ విషయమై పశ్చిమ రాజ్యాలు జర్మనీతో జరుపుకున్న ఒడంబడికలపై వాషింగ్టన్‌లోను, యూరపియన్ రాజధాని నగరాలలోను సంభాషణలు జరుగుతున్నవి చర్చల ప్రారంభదినాలలోనే పార్ ధనితవ్యం సరించి, అట్లాంటిక్ సంధిలో జర్మనీ సభ్యత్వం సరించి విభేదాలు ఏర్పడడం ఈ సంభాషణల సాఫల్యానికి ప్రతిబంధకంగా పరిణమించినదని ఇక్కడి అధికార వర్గాలవారు చెబుతున్నారు

ఎన్నికల్లో ఓడిపోయిన అయిదుగురు పశ్చిమ బెంగాల్ మంత్రుల రాజీనామా

కలకత్తా, ఫిబ్రవరి 5 ఎన్నికలలో వీగిపోయిన ఆరుగురు పశ్చిమ బెంగాల్ మంత్రులలో అయిదుగురు తమ రాజీనామాలను ప్రముఖ మంత్రి డాక్టర్ బి సి రాయ్‌కి సమర్పించినట్లు నేడిక్కడ అధికార రీత్యా తెలుస్తున్నది ఆరవవాడైన శ్రీ విమలచంద్ర సిన్హాకూడా తన రాజీనామా అందచేయనున్నారు

ప్రత్యేక సందర్భాలలో తప్ప ఎన్నికలలో ఓడిపోయిన మంత్రులు లెజిస్లేటివ్ కౌన్సిల్సులో స్థానం సంపాదించుకోవ కూడదంటూ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంవారు ఇటీవల నిర్ణయించారు ఆ నిర్ణయాను సారమే పశ్చిమ బెంగాల్ మంత్రులు రాజీనామాలు అందచేశారట అయితే ఆయా ప్రభుత్వశాఖల నిర్వహణకు ఇతర ఏర్పాట్లు జరిగేపర్యంతం వారిని తొలగించడం జరుగదని తెలుస్తున్నది

రాజీనామాలు సమర్పించిన వారు ఆహార శాఖామంత్రి శ్రీ ప్రఫుల్ల సేన్, న్యాయశాఖా మంత్రి శ్రీ నిహారేందు దత్తి మజుందార్, కార్మిక శాఖా మంత్రి శ్రీ కాళీపాద ముఖర్జీ, పరిపాలనా శాఖామంత్రి శ్రీ నికుంజ పైత్రీ, నీటి వారుదల శాఖామంత్రి శ్రీ భూపతి మజుందార్

ఇండియా-కాబూలు విమాన సర్వీసు

పాకిస్థాన్ ప్రభుత్వ అంగీకారం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 కరాచీ మీదుగా కలకత్తా నుండి కాబూలుకు విమానాలు నడపడానికి ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం అంగీకరించిందని తెలిసింది ఈ సర్వీసు ప్రారంభమైనప్పటి నుండి విమానాలు సౌరాష్ట్రలోని నందలి జామ్‌నగరం నుండి బయలుదేరుతూ వున్నవి ఇంతవరకు ఈ సర్వీసు జయప్రదంగా సాగింది ఈ విమానాలపై పాకిస్థాన్ అధికారులకు అజమాయిషీ గాని, కంట్రోలు గాని లేకుండా పోవుండెను ఈ మార్గాన వెళ్ళితే విమానాలు సముద్రం మీద అదనంగా 150 మైళ్లు వెళ్ళాల్సివుంది ఇది ఒక్క టే కష్టము జామ్‌నగర్‌లో విమానాలు బయలుదేరడం వల్ల ఒక లాభమున్నది జామ్‌నగరం నుండి కలకత్తా అహమ్మదాబాదులకు విమానసంబంధం యేర్పడుతుంది

50 వ దినము
నాటినివారి మాస్టర్

విజయవాడ	సరస్వతి పిక్చర్ ప్యాలెస్	నెల్లూరు	రమ మహల్
గుంటూరు	సరస్వతి పిక్చర్ ప్యాలెస్	తెనాలి	రత్నా టాకీస్
మచిలీపట్నం	మినర్వా టాకీస్	ఏలూరు	పాండురంగా టాకీస్
రాజమండ్రి	అశోక్ మహల్	కాకినాడ	క్రౌన్ టాకీస్
విశాఖపట్నం	సరస్వతీ పిక్చర్ ప్యాలెస్	విజయనగరం	శ్రీ కృష్ణా సినిమా
గుడివాడ	శ్రీనివాస సినిమా	భీమవరం	మారుతీ టాకీస్

ఈ క్రింది కేంద్రములలో కూడ జయప్రదముగ ప్రదర్శింపబడుచున్నది.

శ్రీకాకుళం	శ్రీరామకృష్ణా థియేటర్	బొబ్బిలి	శ్రీరామా టాకీస్
తణుకు	రాయల్ టాకీస్	రామచంద్రపురం	రాజగోపాల్ పిక్చర్ ప్యాలెస్
చీరాల	మోహన్ థియేటరు	ఒంగోలు	జయరాం టాకీస్
కడప	శ్రీ సరస్వతి టాకీస్	గుంతకల్లు	క్రౌన్ టాకీస్

గంటల పంచాంగం

ఖర సం॥ మాఘ శు॥ ద్వాదశి
1953 సం॥ ఫిబ్రవరి 7 గురువారం
శు॥ద్వాదశి రా 10-18 అర్ధరా రా 11 40
వర్జ్యం ఉ 7-28 ల 9-11 కు
శు॥ త్రయోదశి ఫిబ్రవరి 8 శుక్రవారం
శు॥త్రయోదశి రా 12-57 పుర రా 4-1
వర్జ్యం ప 2-29 ల 4-18 కు

ఆంధ్రపత్రిక

ఒడబేయని యువరింపబడకపోవడం
ఉత్పత్తియను తన మనసుందాక కగి ఆ
కొరకుకు కలిపేయుటకి పరాయణము
కరమదర్శనపత్రికలు కెల్లన్ (ప్రకాశకము)

ఖర సం॥ మాఘ శు॥ ద్వాదశి
గురువారం

తుది సమావేశం

ఎన్నికలద్వారా కొత్తపార్లమెంటు ఒకటి ఏర్పడుతూండగానే, ఇప్పటిపార్లమెంటు కడపటివమావేశంప్రారంభం కావడం కొంతవరకు అసహజంగా తోచినప్పటికీ, అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ప్రారంభోపన్యాసంలో విశదీకరించినట్లు అనివార్యమైన కారణాలవల్లనే అది జరుగుతున్నది ఎగువ, దిగువ శాసనసభలకు, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు పూర్తిఅయి అన్ని హంగులతో కొత్త పార్లమెంటు సమావేశం కావడానికి ఏప్రిల్ నెలాఖరు వరకూ వ్యవధి పట్టవచ్చు కాబట్టి, ఈలోపుగా ముఖ్యమైన శాసన నిర్మాణం, ఆర్థిక నిర్ణయాలు జరగవలసి వున్నవి కాబట్టి ఇప్పుడీ సమావేశం ప్రారంభమైంది

వివాదగ్రస్తమైన శాసన నిర్మాణానికి దేనికీ ప్రస్తుత సమావేశంలో పార్లమెంటు ఉపక్రమించదని ఇప్పటికే ఎన్నికలద్వారా ఏర్పడిన కొత్త పార్లమెంటు త్వరలోనే రాబోతున్నది

పాత అధ్యాయాన్ని ముగించి, నూత్నాధ్యాయంలో ప్రవేశించబోతున్న ఈ సమయంలో నాయకుల హితవాక్యాలు ఒక్క శాసనసభ్యులకేగాక, ప్రజలకుకూడా శిరోధార్యాలు కావాలి

అధికార, అనధికార వర్గాలు మూపిన సహకారభావాన్నీ, కోట్లాలది వోటర్లు-ముఖ్యంగా స్త్రీజనం-కనబరిచిన శ్రద్ధాసక్తులను కృతజ్ఞతా పూర్వకంగా అభినందిస్తున్నాను," అని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవించని భారతీయుడు వుండడు

గత రెండు సంవత్సరాల చరిత్రాడా॥ రాజేంద్రప్రసాద్ వర్ణించినట్లు భారత ప్రజలు స్వీయభాగ్యాన్నతికి చేసుకున్న ఒక పవిత్ర సంకల్ప సార్థక్యతే నూత్న రాజ్యాంగాన్ని అమలు పరిచిన ఇంత అనతికాలంలోనే దేశవ్యాప్త ఎన్నికలను ఎదుర్కొడానికి ఏ ప్రభుత్వమూ సిద్ధపడ లేదు ప్రజాబాహుళ్యంలో తనకువున్న అచంచలమైన విశ్వాసాన్ని పురస్కరించుకొనే భారత ప్రభుత్వం ఇందుకు సిద్ధపడ్డది ఈ విధంగా లోగడ చేసిన వాగ్దానాలను పాలించిందనే ఖ్యాతి కాంగ్రెస్‌కు లభ్యమైంది ఇందుకు కాంగ్రెస్‌ను, కాంగ్రెస్ నాయకత్వాన్నీ అభినందించక తప్పదు

ఓడిపోయిన సభ్యులకు, గెలిచిన సభ్యులకు పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ, పార్లమెంటు సమావేశంలో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఒకేవిధమైన హితబోధచేశారు ఓటమికి వగవక ద్విగుణీకృతోత్సాహంతో కాంగ్రెస్ సేవ చేయవలసిందని నెహ్రూ, పార్లమెంటు సభ్యులుగావున్నా, లేకపోయినా మాతృదేశ సేవను మరువవద్దని రాజేంద్రబాబు ఉద్బోధించారు

పరోక్ష ఎన్నికల ద్వారా మొదటప్రజాపరిషత్తుగా ఏర్పడి, తర్వాత పార్లమెంటుగాకూడా వ్యవహరించినప్పాత సంస్థ నే ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఏర్పడిన కొత్త పార్లమెంటు త్వరలోనే రాబోతున్నది

పాత అధ్యాయాన్ని ముగించి, నూత్నాధ్యాయంలో ప్రవేశించబోతున్న ఈ సమయంలో నాయకుల హితవాక్యాలు ఒక్క శాసనసభ్యులకేగాక, ప్రజలకుకూడా శిరోధార్యాలు కావాలి

పర్షియా నూనెగనుల నిర్వహణ

తూర్పు జర్మనీ కమ్యూనిస్టులకు ప్రధాని మొసాదిక్ ఆహ్వానం

లండన్, ఫిబ్రవరి 5 పర్షియానూనెగనులలో పనిచేయడానికి ప్రధాని మొసాదిక్ తూర్పు జర్మన్ కమ్యూనిస్టులను ఆహ్వానించివున్నట్లు డెయిలీ గ్రాఫుకు అ నే లండన్ పత్రిక వ్రాస్తున్నది

డా॥ మొసాదిక్ తూర్పుజర్మనీతో 10 మిలియన్‌ల స్టెర్లింగు ఒప్పందం చేసుకున్నాడని, ఇప్పుడు ఆ ఒప్పందాన్ని రష్యా ఆమోదించడం ఒకటే తరువాయిగా వున్నదని గూడా ఈ పత్రిక వ్రాస్తున్నది

ఈ పత్రిక తాలూకు స్పెషల్ విలేఖరి ఈ ఒప్పందాన్ని గూర్చి వ్రాస్తూ, దీనివల్ల తూర్పుజర్మనీ కమ్యూనిస్టులకు ఆ నూనెగనులను వడపడానికి, కూడు చేయడానికి పూర్తిఅవకాశం కల్గుతుందని, రష్యా పర్షియానూనెగనులమీద ప్రత్యక్షమైన ఆధిపత్యం లభిస్తుందని పిల్లడి చేశాడు

తూర్పు జర్మనీకి పెట్రోలు సప్లయి

లండన్, ఫిబ్రవరి 5: తూర్పుజర్మనీకి పెర్షియా కోటిపాపు విలువచేసే పెట్రోలు సప్లయి చేయడానికి అంగీకరించిందనీ, ఈ విషయమై ఉభయ ప్రభుత్వాలు ఒడంబడికకూడా వ్రాసుకున్నాయనీ, ఇటీవల బయలుదేరిన వదంతి ఎంతమాత్రం నిజంకాదని తూర్పుజర్మనీ అధికారులు ప్రకటించారు

పెర్షియాకు అంతర్జాతీయ బాంకు రాయబార వర్గం

లండన్, ఫిబ్రవరి 5 పెర్షియాలో పెట్రోలు పరిశ్రమను పునః ప్రారంభించడానికి అంతర్జాతీయ బాంకు ఇదివరలో కొన్ని ప్రతిపాదనలు చేసివుంది. ఈ ప్రతిపాదనలలోని కొన్ని అంశాలను పెర్షియాప్రధానికి స్పష్టీకరించేనిమిత్తం అంతర్జాతీయబాంకు పెహలాన్‌కు త్వరలోనే ఒక రాయబార వర్గాన్ని పంపనున్నట్లు బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధి ఒకడు యీ వేళ వెల్లడించాడు

అన్నవరంవద్ద లారీ ప్రమాదం

తుని డిప్యూటి తహశీల్దారు మరణం

రాజమండ్రి, ఫిబ్రవరి 5 తుని డిప్యూటి తహశీల్దారు మూర్తి వెంకట్రామయ్యగారు, లారీ డ్రైవరు ఇక్కడకు 50 మైళ్ల దూరంలోని అనపర్తిదగ్గర గత ఆదివారం జరిగిన ప్రమాదంలో మృతినొందినట్లు వేడిక్కడకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది

సేకరించిన ధాన్యం వేలుకొని వెంకట్రామయ్యగారు ఈ లారీలో తునికి తిరిగి వస్తుండగా, రోడ్డుపైనున్న ఒక గుంటను తప్పించబోయినకి డ్రైవరు ప్రయత్నించాడనీ, అప్రయత్నంలో అతనికి స్టీరింగ్ కంట్రోలు తప్పి, లారీ పోయి ఒక చెట్టుకు గుద్దుకొన్నదనీ తెలుస్తున్నది లారీ బాగా దెబ్బతిన్నది డ్రైవరూ, వెంకట్రామయ్యగారు వుభయులూ మరణించారు

ఈ సంవత్సరం దాదాపు 33 లక్షల టన్ల ఆహారధాన్యాన్ని సేకరించాలి

రాష్ట్రాల ప్రమాణంపై కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: 1952 లో దేశమొత్తంమీద 3236 వేల టన్నుల ఆహార ధాన్యాలు సేకరింపబడి వలసి వుంటుందని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది ఇందులో బియ్యంగాని, ఇతర ధాన్యాలుగాని 2586 వేల టన్నులు, గోధుమలు 700 వేల టన్నులు

ఈ ఆహార ధాన్యాలలో మద్రాసు పూర్తిగా పరిధాన్యాన్ని సేకరించవలసి వుంది రష్ట్రం లో సేకరించబడిన ధాన్యం ప్రమాణం 850 వేల టన్నులుగా నిశ్చయింపబడినట్లు తెలుస్తున్నది ఆ తర్వాత ఉత్తర ప్రదేశ్ వస్తుంది ఈ రాష్ట్రం 67 వేల టన్నుల గోధుమలు, 160 వేల టన్నులు బియ్యమూ, ఇతర ధాన్యాలూ సేకరించవలసి వుంది బొంబాయి 260 వేల టన్నుల బియ్యం ఇతర ధాన్యాలు, 20 వేల టన్నుల గోధుమలు సేకరించాలి పశ్చిమ బెంగాలు 250 వేల టన్నుల బియ్యం, హైద్రాబాదు 218 వేల టన్నుల బియ్యము, ఇతర ధాన్యాలు, 7 వేల టన్నుల గోధుమలు, మధ్య ప్రదేశ్ 260 వేల టన్నులబియ్యమూ ఇతర ధాన్యాలు, 20 వేల టన్నుల గోధుమలు ఒరిస్సా 142 వేల టన్నుల బియ్యం, పంజాబు 122 వేల 5 వందల టన్నుల గోధుమలు, బార్లే, 70 వేల టన్నుల బియ్యము సేకరించవలసి వున్నాయి

ఇరు కాక ఇతర రాష్ట్రాలలో ధాన్యసేకరణ ప్రమాణం ఈ విధంగా వుండవచ్చునని తెలుస్తున్నది ఆస్సాం 70 వేల టన్నుల బియ్యం, బీహారు 36 వేల టన్నుల బియ్యం 5 వేల టన్నుల గోధుమలు, మధ్య భారత్ 4 వేల టన్నుల గోధుమ, 10 వేల 8 వందల టన్నుల బియ్యం, మైసూరు 72 వేల టన్నుల బియ్యం, ఇతరధాన్యాలు, వెస్టు 74420 టన్నుల గోధుమ, బార్లే 9160 టన్నుల బియ్యం, రాజస్థాన్ 560 వేల టన్నుల గోధుమలు, బార్లే, 50 వేల టన్నుల ఇతరధాన్యాలు, సౌరాష్ట్ర 8 వేల టన్నులబియ్యం ఇతరధాన్యాలు, 8 వేల టన్నుల గోధుమలు, తిరువాన్‌కూరు, కొచ్చిన్ 80800 టన్నుల బియ్యం, ఇతరధాన్యాలు, మిలిగిన ప్రాంతాలన్నీ కలిసి 94600 టన్నుల బియ్యం ఇతరధాన్యాలు, 15 వేల టన్నుల గోధుమలు, బార్లే

1952 జనవరి మొదటి మూడువారాల్లోను 240 వేల టన్నుల ధాన్యం సేకరింపబడింది

క్రిందటి సంవత్సరం 4650 వేల టన్నుల ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోబడినాయి ఇందులో 4570 వేల టన్నులు వివిధరాష్ట్రాలకు పంపబడినాయి, ఇట్లా పంపిన ధాన్యంలో గోధుమలు 2872 వేల టన్నులు, బియ్యం 746500 టన్నులు, మైలో 952 వేల టన్నులు మద్రాసుకు ఈ విధంగా కేటాయించబడిన ధాన్యం 672 వేల టన్నులు

రమణమహర్షి పూజ

త్యాగరాయనగరం విజయరాఘవాచారి రోడ్డు నెం 10 వ గృహంలో ఫిబ్రవరి 8 వ తేదీన సాయంత్రం 5½ గంటల నుంచి 8 గంటల వరకు రమణ మహర్షి పూజ వేదపారాయణ జరుగుతుంది శ్రీ వరసింహయోగి ఆ సందర్భంలో ప్రసంగిస్తారు

మంత్రివర్గం రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

ఆరోగ్యమంత్రి కళా వెంకట్రావుగారు ఆ పాత్రుడు ఈ సందర్భంలో పాల్గొంటారు" అన్నారు

మీ రాజీనామా గూర్చి భారత ప్రభుత్వం గవర్నరుగారికి మైనా సూచన చేసినదా అని ఒకరు ప్రశ్నించగా ముఖ్యమంత్రి ఇలా అన్నారు - "మా రాజీనామా ముందు కాంగ్రెసు పక్షానికి సంబంధించిన వ్యవహారమైనందున, కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారి అజ్ఞమేమి స్వీకరించవలసి ఉన్నందున మేము వారి ఉత్తర్వును అడిగాము వారు ఇచ్చారు గవర్నరుగారికి భారత ప్రభుత్వంవారు ఏమి చెప్పారో మాకు తెలియదు వారు రేపు ఏమిచెయ్యగలరో మమ్మల్ని అడగటం తోస్యం కాదు వేచివుండటం ఉత్తమం"

ప్రచారమంత్రి ఎం భక్తవత్సలం గారు పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానంగా ఇవాళ ఉదయం 12 గంటలకు జరిగిన మంత్రివర్గ సమావేశములో తాత్కాలిక బడ్జెటు ఆమోదింపబడిందనీ, కోటి రూపాయలు విలువగల విద్యుచ్ఛక్తి స్కీములుకూడా ఆమోదింపబడినవనీ, తాత్కాలిక బడ్జెటు మార్చి 15 వ తారీఖున శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టబడగల దనీ తెలిపారు

ఆర్థిక మంత్రి చెట్టిగారు గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ గత సంవత్సరం లెక్కలు ఈ ఏడాది తిరుగు అంతరాలు 1952 53 నిత్య కార్యక్రమ ఆవశ్యకతలూ తాత్కాలిక బడ్జెటులో ఉదహరింపబడగలవనీ, అవెంట్లీ వారి ఆమోదానికి బడ్జెటు తీసుకురాగలరనీ, సూచించారు విద్యుచ్ఛక్తి వ్యాప్తి స్కీములుగూర్చి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా అది పెట్టుబడి పద్దుక్రింద వస్తుందన్నారు. బడ్జెటు రెండోభాగానికి సంబంధించిన వ్యవహారాలు నూత్న మంత్రి వర్గం చూసుకోగలదన్నారు

అజ్మాయిషీ ప్రభుత్వం ఏర్పాటు

శ్రీ కుమారస్వామి రాజా అధ్వర్యం

—మద్రాసు, ఫిబ్రవరి 6 - మద్రాసు ముఖ్య మంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారు తమ సహచరులైన పదిమంది మంత్రులు రాజీనామా సమర్పించి, తమ రాజీనామాతోపాటే రేపు సాయంత్రం మద్రాసు గవర్నరుగారికి రాజభవనంలో సమర్పించగలరనీ, పోడిపోయిన కర్నూలు మంత్రులు - అనగా బెజవాడ గోపాలరెడ్డి, కళా వెంకట్రావు, కె. మాధవమీనన్, ఉప్పు సత్యనారాయణ, కల్లూరి చంద్రమౌళి గారలు రాజీనామాను గవర్నరుగారు అంగీకరించగలరనీ, ఎన్నికలలో ఓడిపోయినా, ఇంకా కాంగ్రెసుపార్టీ నాయకుడుగానే ఉంటూన్న ముఖ్య మంత్రి కుమారస్వామి రాజాగారిని, గెలిచిన మంత్రులైన సీతారామరెడ్డి, కొండవిజ్రోరియా, ఎవి మెట్టి, పరమేశ్వరన్ గారలను ఎన్నికలలో ఇంకా వోటి చేయని పెద్దమూర్ స్వామి రెడ్డిగారి రాజీనామాలను అంగీకరింపక అజ్మాయిషీ ప్రభుత్వంగా వ్యవహరింప గవర్నరుగారు కోరుదురనీ అంధ్రపత్రిక ప్రతినిధికి యీవేళ తెలుస్తోంది ఈ ఏర్పాటు ఏప్రిల్ 1 వరకు గాని, గవర్నరుగారు నూత్న మంత్రివర్గం ఏర్పరచే వరకూ గాని, నూత్న మంత్రివర్గం ఏర్పడని పక్షంలో ఇతర ఏర్పాటు చేసేవరకు గాని కొనగలదంటున్నారు ఓడిపోయినా ముఖ్య మంత్రి మంత్రివర్గంలో నాయకుడుగా ఎల్లా వ్యవహరించ గలరన్న ప్రశ్నకు ఓడిపోయినా రాజ్యాంగ రీత్యా కొత్త మంత్రివర్గం వచ్చేవరకూ తాము మంత్రివరంలో ఉండవచ్చుననీ, కాని అది సైతికంగా మంచిది గాదని తోచినందున, ప్రజాభిప్రాయాన్ని గమనించి వందున ఓడిపోయిన అయిదుగురు మంత్రుల రాజీనామాను అంగీకరించ బడగలనీ, ముఖ్యమంత్రి ఒక్కరూ గెలిచిన మంత్రులతో ప్రభుత్వాన్ని నడిపించ గలరనీ మంత్రివర్గ సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకులైన ముఖ్య మంత్రి లేకపోయినట్లయితే మళ్లీ కాంగ్రెసు పక్షం నాయకుని ఎన్నుకోవలసి ఉంటుందనీ ఈ తాత్కాలిక ఏర్పాట్లకోసం బాదరబందీ అంతా లేకుండా యీ పని జరుగగలదనీ అంటున్నారు

మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారే నూత్న శాసనసభా కాంగ్రెసుపక్షానికి నాయకులుగా ఉండగలరనీ, వారినిమి త్తము రామనాథపురం జిల్లానుంచి అసెంబ్లీకి ఎన్నుకోబడిన యస్ రాజస్వామి నాయుడుగారు రాజీనామాకు తమ సుముఖత్వాన్ని వెల్లడించారనీ, వారు ముఖ్యమంత్రి యెన్నికలలో ఓడిపోయిన వెంటనే యీ సూచనచేశారనీ, నిన్న మరలవచ్చి ముఖ్యమంత్రిని కలుసుకొని తాము ముఖ్యమంత్రి నిమిత్తం రాజీనామాచేశామనీ తెలిపారనీ అభిజ్ఞవర్గాలవల తెలుస్తోంది

ఏప్రిల్ 1 వ తేదీవరకు స్వతంత్రులెవరైనా కాంగ్రెస్ ప్రణాళికను ఆమోదించి, శాసనసభా కాంగ్రెసుపక్షంలో చేరి, కాంగ్రెసుకు మెజారిటీ చేకూర్చే పక్షంలో కుమారస్వామిరాజా గారే నాయకుడై, మళ్లీ మంత్రివర్గాన్ని యేర్పాటు చేయగలరని మంత్రివర్గ సన్నిహితులు చెబుతున్నారు ఓడిపోయినా, ముఖ్యమంత్రిని అజ్మాయిషీ ప్రభుత్వాన్ని కొనసాగించ వలసిందిగా గవర్నరుగారు కోరితే అంగీకరించ వలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం మూపవచ్చు లివ్వడంలో ఆంతర్యం, మూతన శాసనసభా కాంగ్రెసు పక్షానికి కుమారస్వామి రాజాగారే నాయకుడుగా ఎన్నుకోబడవచ్చు అనే ధోరణిలో బదులివ్వని వారు అంగీకరించివలసిన అంతర్యం తెలిపినవారు చెబుతున్నారు

అజ్మాయిషీ ప్రభుత్వ యేర్పాటులో మద్రాసులో జరుగనున్నది ప్రపంచ చరిత్రలో అపూర్వంగా ఉన్నదనే విమర్శకు, ఒకమంత్రివర్గ పక్షనాయకుడు గెలుపులోగాని, ఓటమిలోగాని క్రొత్త సంప్రదాయాల సృష్టించడంలోగాని మద్రాసుదే అగ్రతాంబూలం" అన్నారు

మంత్రులకుగవర్నరుగారివిందు

మద్రాసు, ఫిబ్రవరి 6, మద్రాసు గవర్నరుగారు రేపు సాయంత్రం మద్రాసు మంత్రులకు పీడ్రాలుగా అల్పాహారవిందు చేస్తున్నారు

కొరియాపై ఒడంబడిక ఈడెన్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

ఈజిప్టు ఉభయపక్షాలకు న్యాయతః కలిగివున్న హక్కులేదనే వుద్దేశ్యమో బాటికి భంగంకలగని విధంగా ఈ సమస్యను పరిష్కరించాలని బ్రిటను ఆతురపడుతోంది ఒకరివద్దనుంచిఒకరకు ఎంత పిండుకోవచ్చు అనే ధోరణిలో కాక ఒకరితో ఒకరు సహకరించుకోవాలనే ధోరణి లో రాయబారాలు పాగించాలని తాతాభిప్రాయం ఇక పెర్షియా సమస్య ఉన్నదంటే దానిని గూడా పూడురస్యంగానే పరిష్కరించుకోవాలని మా కోరిక పెర్షియా ప్రధాని కోరుతున్నట్లే నేను కూడా ఉభయదేశాల మధ్య సుహృత్సంబంధాలు పెంపొందాలనిహాంక్షిస్తున్నాను చైనా జాతీయ ప్రభుత్వాన్ని జనాన్ని గుర్తించాలా లేదా అనేది విషయమై అమెరికా బ్రిటన్‌ల అభిప్రాయాలు భేదిస్తున్నమాట వాస్తవం కొరియాయుద్ధ విరమణ ఒడంబడిక విషయమై అమెరికా నాకాశాఖ కార్యదర్శి, అడ్మిరల్ స్ట్రాస్ మొదలైన వారు ఇటీవల చేసిన ప్రకటనలను గురించి మీ అభిప్రాయం ఏమిటని కార్మిక పక్ష అతివాది రిచర్డ్ క్రాస్మన్ విలవదిశాడు దానికి ఆయన ఇలాంటి ప్రకటన లేమీ జరిగినట్లు తాను వినలేదనీ, అమెరికా మీద ద్వేషం కొద్దీ, ఇలాంటి వెదువార్తలన్నీ నమ్మటం న్యాయం కాదనీ మందలించాడు కొరియాలో యుద్ధంవాదాలింపచేసే అమెరికన్లు కోరుతున్నారు వీలైతే యుద్ధ విరమణ ఒడంబడిక కుదుర్చు కోవాలనే వారి ప్రయత్నం కొనసాగుతోంది ఈ తాత్కాలిక ఏర్పాట్ల కోసం బాదరబందీ అంతా లేకుండా యీ పని జరుగగలదనీ అంటున్నారు

మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారే నూత్న శాసనసభా కాంగ్రెసుపక్షానికి నాయకులుగా ఉండగలరనీ, వారినిమి త్తము రామనాథపురం జిల్లానుంచి అసెంబ్లీకి ఎన్నుకోబడిన యస్ రాజస్వామి నాయుడుగారు రాజీనామాకు తమ సుముఖత్వాన్ని వెల్లడించారనీ, వారు ముఖ్యమంత్రి యెన్నికలలో ఓడిపోయిన వెంటనే యీ సూచనచేశారనీ, నిన్న మరలవచ్చి ముఖ్యమంత్రిని కలుసుకొని తాము ముఖ్యమంత్రి నిమిత్తం రాజీనామాచేశామనీ తెలిపారనీ అభిజ్ఞవర్గాలవల తెలుస్తోంది

ఏప్రిల్ 1 వ తేదీవరకు స్వతంత్రులెవరైనా కాంగ్రెస్ ప్రణాళికను ఆమోదించి, శాసనసభా కాంగ్రెసుపక్షంలో చేరి, కాంగ్రెసుకు మెజారిటీ చేకూర్చే పక్షంలో కుమారస్వామిరాజా గారే నాయకుడై, మళ్లీ మంత్రివర్గాన్ని యేర్పాటు చేయగలరని మంత్రివర్గ సన్నిహితులు చెబుతున్నారు ఓడిపోయినా, ముఖ్యమంత్రిని అజ్మాయిషీ ప్రభుత్వాన్ని కొనసాగించ వలసిందిగా గవర్నరుగారు కోరితే అంగీకరించ వలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం మూపవచ్చు లివ్వడంలో ఆంతర్యం, మూతన శాసనసభా కాంగ్రెసు పక్షానికి కుమారస్వామి రాజాగారే నాయకుడుగా ఎన్నుకోబడవచ్చు అనే ధోరణిలో బదులివ్వని వారు అంగీకరించివలసిన అంతర్యం తెలిపినవారు చెబుతున్నారు

అజ్మాయిషీ ప్రభుత్వ యేర్పాటులో మద్రాసులో జరుగనున్నది ప్రపంచ చరిత్రలో అపూర్వంగా ఉన్నదనే విమర్శకు, ఒకమంత్రివర్గ పక్షనాయకుడు గెలుపులోగాని, ఓటమిలోగాని క్రొత్త సంప్రదాయాల సృష్టించడంలోగాని మద్రాసుదే అగ్రతాంబూలం" అన్నారు

మంత్రులకుగవర్నరుగారివిందు

మద్రాసు, ఫిబ్రవరి 6, మద్రాసు గవర్నరుగారు రేపు సాయంత్రం మద్రాసు మంత్రులకు పీడ్రాలుగా అల్పాహారవిందు చేస్తున్నారు

కొరియాపై ఒడంబడిక ఈడెన్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

ఈజిప్టు ఉభయపక్షాలకు న్యాయతః కలిగివున్న హక్కులేదనే వుద్దేశ్యమో బాటికి భంగంకలగని విధంగా ఈ సమస్యను పరిష్కరించాలని బ్రిటను ఆతురపడుతోంది ఒకరివద్దనుంచిఒకరకు ఎంత పిండుకోవచ్చు అనే ధోరణిలో కాక ఒకరితో ఒకరు సహకరించుకోవాలనే ధోరణి లో రాయబారాలు పాగించాలని తాతాభిప్రాయం ఇక పెర్షియా సమస్య ఉన్నదంటే దానిని గూడా పూడురస్యంగానే పరిష్కరించుకోవాలని మా కోరిక పెర్షియా ప్రధాని కోరుతున్నట్లే నేను కూడా ఉభయదేశాల మధ్య సుహృత్సంబంధాలు పెంపొందాలనిహాంక్షిస్తున్నాను చైనా జాతీయ ప్రభుత్వాన్ని జనాన్ని గుర్తించాలా లేదా అనేది విషయమై అమెరికా బ్రిటన్‌ల అభిప్రాయాలు భేదిస్తున్నమాట వాస్తవం కొరియాయుద్ధ విరమణ ఒడంబడిక విషయమై అమెరికా నాకాశాఖ కార్యదర్శి, అడ్మిరల్ స్ట్రాస్ మొదలైన వారు ఇటీవల చేసిన ప్రకటనలను గురించి మీ అభిప్రాయం ఏమిటని కార్మిక పక్ష అతివాది రిచర్డ్ క్రాస్మన్ విలవదిశాడు దానికి ఆయన ఇలాంటి ప్రకటన లేమీ జరిగినట్లు తాను వినలేదనీ, అమెరికా మీద ద్వేషం కొద్దీ, ఇలాంటి వెదువార్తలన్నీ నమ్మటం న్యాయం కాదనీ మందలించాడు కొరియాలో యుద్ధంవాదాలింపచేసే అమెరికన్లు కోరుతున్నారు వీలైతే యుద్ధ విరమణ ఒడంబడిక కుదుర్చు కోవాలనే వారి ప్రయత్నం కొనసాగుతోంది ఈ తాత్కాలిక ఏర్పాట్ల కోసం బాదరబందీ అంతా లేకుండా యీ పని జరుగగలదనీ అంటున్నారు

మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారే నూత్న శాసనసభా కాంగ్రెసుపక్షానికి నాయకులుగా ఉండగలరనీ, వారినిమి త్తము రామనాథపురం జిల్లానుంచి అసెంబ్లీకి ఎన్నుకోబడిన యస్ రాజస్వామి నాయుడుగారు రాజీనామాకు తమ సుముఖత్వాన్ని వెల్లడించారనీ, వారు ముఖ్యమంత్రి యెన్నికలలో ఓడిపోయిన వెంటనే యీ సూచనచేశారనీ, నిన్న మరలవచ్చి ముఖ్యమంత్రిని కలుసుకొని తాము ముఖ్యమంత్రి నిమిత్తం రాజీనామాచేశామనీ తెలిపారనీ అభిజ్ఞవర్గాలవల తెలుస్తోంది

ఏప్రిల్ 1 వ తేదీవరకు స్వతంత్రులెవరైనా కాంగ్రెస్ ప్రణాళికను ఆమోదించి, శాసనసభా కాంగ్రెసుపక్షంలో చేరి, కాంగ్రెసుకు మెజారిటీ చేకూర్చే పక్షంలో కుమారస్వామిరాజా గారే నాయకుడై, మళ్లీ మంత్రివర్గాన్ని యేర్పాటు చేయగలరని మంత్రివర్గ సన్నిహితులు చెబుతున్నారు ఓడిపోయినా, ముఖ్యమంత్రిని అజ్మాయిషీ ప్రభుత్వాన్ని కొనసాగించ వలసిందిగా గవర్నరుగారు కోరితే అంగీకరించ వలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం మూపవచ్చు లివ్వడంలో ఆంతర్యం, మూతన శాసనసభా కాంగ్రెసు పక్షానికి కుమారస్వామి రాజాగారే నాయకుడుగా ఎన్నుకోబడవచ్చు అనే ధోరణిలో బదులివ్వని వారు అంగీకరించివలసిన అంతర్యం తెలిపినవారు చెబుతున్నారు

అజ్మాయిషీ ప్రభుత్వ యేర్పాటులో మద్రాసులో జరుగనున్నది ప్రపంచ చరిత్రలో అపూర్వంగా ఉన్నదనే విమర్శకు, ఒకమంత్రివర్గ పక్షనాయకుడు గెలుపులోగాని, ఓటమిలోగాని క్రొత్త సంప్రదాయాల సృష్టించడంలోగాని మద్రాసుదే అగ్రతాంబూలం" అన్నారు

మంత్రులకుగవర్నరుగారివిందు

మద్రాసు, ఫిబ్రవరి 6, మద్రాసు గవర్నరుగారు రేపు సాయంత్రం మద్రాసు మంత్రులకు పీడ్రాలుగా అల్పాహారవిందు చేస్తున్నారు

మౌలానా అజాద్ ఎన్నిక

లక్నో, ఫిబ్రవరి 6 భారతప్రభుత్వ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ రాంపూర్-బరేలీనుంచి నేడు పార్లమెంటుకు ఎన్నికఅయినారు

కేంద్రప్రభుత్వ ప్రకృతి సంపదల శాఖామంత్రిశ్రీ ప్రకాశ్ నేడు పశ్చిమ అలహాబాద్ నుంచి పార్లమెంటుకు ఎన్నిక అయినారు

మదరాసు అసెంబ్లీ

పాతపట్నం (కాంగ్రెసు-స్వతంత్ర)

శ్రీకాకుళంజిల్లా పాతపట్నంఎసెంబ్లీ జనరల్ స్థానానికి కాంగ్రెసుఅభ్యర్థి రిజర్వుస్థానానికి స్వతంత్ర ఎన్నికైనారు

బొంబాయిలో మంత్రివర్గ నిర్మాణం

ఏప్రిల్ 15వ తేదీకి జరుగవచ్చు

బొంబాయి, ఫిబ్రవరి 5 బొంబాయి రాష్ట్రంలో నూతన మంత్రి వర్గం ఏప్రిల్ 15వ తేది ప్రాంతంలో ఏర్పడుతుందని నేడిక్కడ అధికార రీత్యా తెలుస్తున్నది రెజిస్టేటివ్ కౌన్సిలో ఎన్నికలు మార్చి నెల ఆఖరుకు పూర్తవుతాయనికూడా తెలుస్తున్నది

కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం వారి నిర్ణయానుసారం ప్రముఖ మంత్రి పదవి శ్రీ మొరార్జీ దేశాయ్ స్వీకరించగలరు ప్రముఖ మంత్రి పదవినుండి విరమించనున్న శ్రీ బి జి ఖేర్, శ్రీ మొరార్జీ కార్యవర్గ సమావేశంలో పాల్గొనని ఢిల్లీనుండి ఈరోజున ఇక్కడికి తిరిగి వచ్చారు

నూతన మంత్రివర్గంలో పదమూడుగురు సభ్యులు ఉండవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలవారు తెలుస్తున్నారు ప్రస్తుతం 11 మంది మంత్రులు మంత్రి మే ఉన్నారు ఇప్పటికి నుంచి పార్లమెంటరీ కార్యదర్శుల స్థానంలో పదకొండుగురు డెప్యూటీ మంత్రులు నియమింప బడవచ్చు

నూతన కాంగ్రెసు రెజిస్టేటర్ పార్టీ ఏప్రిల్ మొదటి వారంలో సమావేశమై నాయకుని ఎన్నుకున్న తరువాత మంత్రివర్గ సభ్యుల ఎన్నిక జరుగుతుంది అనంతరం మహారాష్ట్ర, బొంబాయి, గుజరాత్, కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అగ్రతులు సమావేశం జరుగుతుంది ఆ తరువాత నూతన మంత్రివర్గ సభ్యుల పేర్లను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆమోదానికి సమర్పించడం జరుగుతుంది నూతన శాసనసభ ఏప్రిల్ లోనే సమావేశమై అధ్యక్షుని ఎన్నుకోవచ్చునని కూడా తెలుస్తున్నది అహ్మదాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ తరపున రెజిస్టేటివ్ కౌన్సిలర్ శ్రీ మొరార్జీ పోటీచేయవచ్చు

ఒరిస్సాలో మంత్రివర్గ నిర్మాణం

గణతంత్ర పరిషత్తు వైఖరి వివరణ

కటక్, ఫిబ్రవరి 5: బాలంగీర్ నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు పోటీచేసి విరిగిపోయిన ఒరిస్సా స్థానిక స్వపరిపాలక శాఖామంత్రి శ్రీ కె పి సందా వెంటనే తినపదవికి రాజీనామా ఇవ్వాలని గణతంత్ర పరిషత్తు సభ్యులలో ప్రముఖుడైన కలహండీ మహారాజా ఈరోజున సూచించారు

"అధికారం చలాయించాలని గణతంత్ర పరిషత్తు ప్రాపులపెడుతోంది అందువల్ల ఇతరపక్షాలతోకలసి మిశ్రమ పక్ష ప్రభుత్వం ఏర్పరచాలని మేము కోరుకుంటే"దనికూడా ఆయన చెప్పారు బలమైన వ్యతిరేకపక్షం ఏర్పరచి, ప్రభుత్వ నిర్వహణ చక్కపడే

ఉత్తరప్రదేశ్ ప్రజాపార్టీ నాయకుని ఓటమి

అస్సాం మంత్రివర్గ సభ్యులందరి ఎన్నిక

రేపు తేదీ జరుపబడిన ఎన్నికల ఫలితాల్లో ముఖ్యంగా చెప్పుకోదగ్గది ఉత్తర ప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షపక్ష నాయకుడూ, ప్రజాపార్టీ నాయకుడూ అయిన త్రిలోకసింగ్ గారి పరాజయం. ఈయన మరొక ఇద్దర్లు తరగతి కి ఎం పి అభ్యర్థితో కలిసి లక్నోలోని సెంట్రల్ స్థానంనుంచి శాసనసభకు పోటీచేశారు కాని, కాంగ్రెసు అభ్యర్థులు వీరిని డిపాజిటుకు కూడా దక్కనివ్వలేదు

ఉత్తరప్రదేశ్ న్యాయ మంత్రి పర్షియాలో మాజీ భారత రాయబార అయిన పయ్యద్ అలీ జహీర్, పరిశ్రమల మంత్రి హర్‌గోవింద్ సింగ్ పౌరసరాల మంత్రి ఠాకూర్ హుకుంసింగ్ అస్సాం రవాణామంత్రి రామనాథ్ దాస్ గార్లు ఆయా శాసనసభలకూ, బీహార్ డెవలప్‌మెంట్ మంత్రి రాజ పయ్యద్ మహమూద్ పార్లమెంటుకు ఎన్నిక అయినారు

అస్సాం మంత్రివర్గ సభ్యులు యాభయ్మంది తిరిగి కొత్త శాసనసభకు ఎన్నికయినారు

మధ్య ప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ మంత్రి రామేశ్వర్ అగ్నిహోత్రి శాసనసభ ఎన్నికలో ప్రజాపార్టీ అభ్యర్థి మహేంద్ర త్రివిక్రమ్‌చేతి ఓడింపబడ్డారు పశ్చిమ బెంగాల్ మంత్రులు మరి ఇద్దరు భూపతిమజుందార్ (జిరిగేమ 5) బిమల్ చంద్రసిన్హా నేడు ఓడిపోయినారు ముఖ్యభారత కాంగ్రెసు అధ్యక్షుడు విజయలక్ష్మీ పండిత్ హిందూమహాసభ అభ్యర్థి బి జి దేశ్‌పాండేచేతి పార్లమెంటు ఎన్నికలో ఓడింపబడినట్లు అధికారిత్యా ధృవపరచబడినది

పంజాబ్ కాంగ్రెసు మంత్రిగా పని చేసి ఇటీవల అకాలీపార్టీలో చేరిన గ్యానిక్ కర్తార్ సింగ్ శాసనసభ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిచేతి ఓడింపబడ్డారు

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నిక

జాగపూరు, ఫిబ్రవరి 6: మధ్యప్రదేశ్ నూతన శాసనసభలోని కాంగ్రెసుపార్టి ఫిబ్రవరి 15 వ తేదీని జాగపూరులో సమావేశమై నాయకుని ఎన్నుకుంటుందని తెలుస్తున్నది పార్టి నాయకుని ఎన్నికజరిగిన వారంలోగా కొత్త మంత్రివర్గం అధికారంలో ప్రవేశిస్తుందనికూడా తెలుస్తున్నది

నూతన శాసనసభ మొదటి సమావేశం మార్చి 5 వ తేదిని ప్రారంభమౌతుంది ఆ సమావేశంలో ఏప్రిల్ నుండి జూలైవరకు కాలుగు నెలల బడ్జెట్ మాత్రమే తాత్కాలికంగా ప్రవేశపెట్టడం జరుగుతుంది

ఒరిస్సాలో ప్రతికూల పక్షాలదే పైచేయి

కటక్, ఫిబ్రవరి 6 నేడు ఒరిస్సా శాసనసభకు వెల్లడించబడ్డ ఒక్కఫలితాన్ని పట్టి మరొక గణతంత్ర పరిషత్ అభ్యర్థి ఎన్నిక అయినాడు దీంతో ఒరిస్సా శాసనసభలో కాంగ్రెసుకు ప్రతిపక్షాలతో సమానస్థాయి లభించే అవకాశం కూడా లేకుండా పోయింది

మొత్తం 140 స్థానాలకూ ఇప్పటికి 136 స్థానాల ఫలితాలు వెల్లడి అయినవి అందులో కాంగ్రెసుకు 65 మాత్రమే వచ్చినవి, మిగిలిన వాటిలో కాంగ్రెసుకి వచ్చినప్పటికీ ప్రతికూల పక్షాలది పైచేయి కాకపోవడం ప్రస్తుతం పార్టీల బలాలు కాం 65, గణతంత్ర పరిషత్ 80, పోపలిస్టు 10, కమ్యూనిస్టు 7, ఇండిపెండెంట్ పీపుల్సు పార్టీ 4, ఫార్వర్డ్‌బ్లాక్ 1, స్వతంత్రులు 19

ఉత్తర ప్రదేశ్

లక్నో, ఫిబ్రవరి 5 నేడు ఉత్తర ప్రదేశ్ శాసనసభకు ఈ కింది వారు ఎన్నికైనారు. 29 కాంగ్రెసు, 2 పోపలిస్టు

పెప్సూ, వింధ్యప్రదేశ్

పాటియాలా, ఫిబ్రవరి 5 నేడు పెప్సూ శాసనసభకు ఈ కిందివారు ఎన్నిక అయినారు 1 కాంగ్రెసు, 1 అకాలీ

వింధ్యప్రదేశ్ శాసనసభకు ఈదినమున జరగ ఎన్నిక అయినారు 8 కాంగ్రెసు 1 పోపలిస్టు, 1 ప్రజాపార్టి

పంజాబ్

అంబాలా, ఫిబ్రవరి 5 నేడు పంజాబ్ శాసనసభకు ఈ కిందివారు ఎన్నికైనారు. 15 కాంగ్రెసు, 1 కమ్యూనిస్టు

బెంగాల్

కలకత్తా, ఫిబ్రవరి 5 నేడు బెంగాల్ శాసనసభకు ఎన్నికయినవారు కాంగ్రెసు 2, కమ్యూనిస్టు 1 ఫార్వర్డుబ్లాకు 1

కమ్యూనిస్టు, ఫార్వరుబాక్ అభ్యర్థులు నిర్మాణమంత్రి వినుల్ చంద్ర సిన్హాగా, ఇరిగేషన్ మంత్రి భూపతి మంజాదారునూ ఓడించారు.

రాజస్థాన్

జైపూర్, ఫిబ్రవరి 5 నేడు రాజస్థాన్ శాసనసభకు ఎన్నికయినవారు-5 కాం, 2 రాంరాజ్య

బీహార్

పాట్నా, ఫిబ్రవరి 5 నేడు బీహార్ శాసనసభకు ఎన్నిక అయినవారు-4 కాం, 1 పోపలిస్టు.

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [149]	ప్రజాపార్టీ [70]	కృషికార్మిక పార్టీ [1]	కమ్యూనిస్టు పార్టీ [1]	సోషలిస్టు పార్టీ [58]	స్వతంత్ర అభ్యర్థులు [38]	ఇతర పార్టీలు [10]	స్వతంత్రులు [388]	మొత్తం
పార్లమెంటు :	30	6	2	—	6	2	—	—	9	25
రాష్ట్ర అసెంబ్లీ.		.	—	—		—	—	—	—	—
1 శ్రీకాకుళం	15	4	—	6	.	1	—	—	2	13
2 విశాఖపట్టణం	14	.	1	5	2	4	—	—	2	14
3 తూ గోదావరి	16	4	4	1	4	—	1	—	—	14
4 ప గోదావరి	12	2	5	—	5	—	—	—	—	12
5 కృష్ణా	12	2	—	—	10	—	—	—	—	12
6 గుంటూరు	18	3	3	—	10	—	—	—	2	18
7 నెల్లూరు	13	5	2	—	3	—	—	—	3	13
8 చిత్తూరు	12	7	1	2	1	—	—	—	1	12
9 కడప	8	3	2	—	2	.	—	—	1	8
10 కర్నూలు	8	3	—	1	1	1	—	—	2	8
11 బళ్లారి	8	5	—	—	.	—	—	—	3	8
12 అనంతపురం	9	4	2	—	1	—	—	—	2	9
13 మద్రాసు	8	4	—	—	1	2	—	—	1	8
మొత్తం సీట్లు (అసెంబ్లీ)	153	46	20	15	40	8	1		19	149

ఎన్నికల రోజువారీ ఫలితాలు

		కాంగ్రెస్	కోసలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	యునైటెడ్ ప్రంట్	కమ్యూనిస్టు	పీపుల్స్ డెమోక్రటిక్ ప్రంట్	కృషికార్మిక	షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతర పార్టీలు	మొత్తం
పార్లమెంటు													
ప్రజాప్రతినిధులసభ		209	4	13		5	14	6	.	3	24	24	302
రాష్ట్ర అసెంబ్లీలు													
మద్రాసు	375	151	13	35		..	59		15	2	62	34	371
హైద్రాబాద్	175	93	11			.	—	42		5	14	10	175
మైసూరు	99	74	3	8			1		.	2	8		96
ఒరిస్సా	140	64	10				7				20	33	132
మధ్యప్రదేశ్	232	187	1	8		.	—				23	5	224
ఉత్తరప్రదేశ్	430	63	4				—				1		68
వింధ్యప్రదేశ్	60	23	9	3	2		—			1	2	3	43
హిమాచల్	36	24		3			—			1	8		36
బొంబాయి	315	269	8				1			1	17	18	314
బీహారు	330	179	17	2	.		—				12	37	247
అస్సాం	108	67	3	3			1				12	8	94
ప బెంగాల్	238	137		12	6		25				10	20	210
కూర్గు	24	15					—				9	.	24
ఢిల్లీ	48	39	2	...	5	.	—	.			1	1	48
మధ్యభారత్	99	72	4		4		—				3	10	93
పెప్సూ	60	25		2	1		2				8	11	50
పంజాబ్	126	80		.			5				5	10	100
రాజస్థాన్	160	61	1	1	7		—				29	21	127
సౌరాష్ట్ర	60	55	2			.	—				2	1	60
తిరువాన్కూర్-కొచిన్	108	44	12			32	—				11	9	108
భోపాల్	30	26			1	..	—				3		30
అజ్మీర్	30	20			3		—				4	3	30
మొత్తం		1975	104	90	29	37	115	48	22	16	288	258	2982

ఎన్నికైన కాంగ్రెసు వారిలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ప్రజాపతి మిశ్ర, ప్రస్తుత ముఖ్యమంత్రికి పార్లమెంటరీ సెక్రటరీ వీరపద ముఖర్జీ ఉన్నారు

అస్సాం

గౌహాటి, ఫిబ్రవరి 5 నేడు అస్సాం శాసనసభకు ఎన్నికైనవారు 8 కాం, 1 స్వతంత్ర

మధ్యప్రదేశ్

నాగపూర్, ఫిబ్రవరి 5: నేడు మధ్యప్రదేశ్ శాసనసభకు ఎన్నికయినవారు-3 కె ఎం పి

మైసూరు

బెంగుళూరు, ఫిబ్రవరి 5 ఈవేళ మైసూరు శాసనసభకు ఈ కిందివారు ఎన్నిక అయినారు

బాపనగౌడ శ్రీమతి బళ్లారి సిద్దమ్మ (కాం)

తిరువాన్కూర్ - కొచిన్ సమాఖ్య

మార్చినెల మధ్యలో నూతన శాసనసభా సమావేశం

ఎర్నాకులం, ఫిబ్రవరి 5 తిరువాన్కూరు కొచిన్ సమాఖ్య నూతన శాసనసభ మార్చినెల మధ్యలో సమావేశమౌతుందనీ, ఈ లోగానే కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడుతుందనీ నేడిక్కడ తెలుస్తున్నది

మంత్రివర్గం నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నాలలో కాంగ్రెసు పార్టీతో కొందరు స్వతంత్రులు, కాంగ్రెసుకు అనుకూలమైన వర్గాలవారు సహకరించి వచ్చునని కూడా తెలుస్తున్నది

ఎన్నికలలో కమ్యూనిస్టుల గెలుపు

జర్మనీ కమ్యూనిస్టుపార్టీ మాజీ అధ్యక్షురాలి వ్యాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 6 "తమ ఎన్నికలలో ఇండియాలో కొన్ని ప్రాంతాలలో కమ్యూనిస్టులు గెలుపొందారు ఇటీవల ప్రపంచంలో మరెక్కడా ఇంతటి మహా ఆశ్చర్య కరమైన సంఘటన జరుగలేదు" అని మిస్ యూత్ ఫిషర్ అనే జర్మన్ దేశస్థురాలు చెప్పారు ఆమె లోగడ ఒకప్పుడు జర్మనీ కమ్యూనిస్టు పార్టీకి అధ్యక్షురాలు కనిపించారు

మిస్ ఫిషర్ ఇంకా ఇలా చెప్పారు "ఇండియా లో కమ్యూనిజమ్ న్యాయ్ కి కెందలేదనీ, కమ్యూనిస్టు నాయకులందరూ అసమర్థులనీ, విదేశాలలో ప్రచారం జరిగింది అందువల్ల నా విజయాలు ఆశ్చర్యకరంగా ఉన్నవి ఇండియా కమ్యూనిస్టు పార్టీ నాయకులు విదేశీయులను అనుకరించే ప్రయత్నాలువిరమించుకున్నారని నా అభిప్రాయం తెలంగాణా ఉద్యమం వారికిప్పుడు మార్గదర్శకంగా ఉన్నది

"దేశంలో పర్యటించి భారతదేశ ప్రాచీన బొమ్మ శిల్పాన్ని, గ్రామాలలో ఉంటే ప్రజల అజ్ఞానాన్ని దారిద్ర్యాన్ని కూడా చూచాను ఆర్థిక సాంఘిక పరిస్థితులు పెంచటే అభివృద్ధి చెందకపోతే భారతి దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడం సంభవం కాదు" మిస్ఫిషర్ ఇప్పుడు కమ్యూనిజమ్‌కు ప్రతికూలంగా పనిచేస్తున్నారు 1988లో మార్టిన్ హాలిన్‌ను హత్య చేయడానికి ప్రయత్నించిన నేరంపై కొందరు ముద్దాయిలపై విచారణ జరిగినది ఆ ముద్దాయిలలో ఈమె ఒకరు

కమ్యూనిస్టు పార్టీపై ఆరోపణలు

శ్రీ ఎ కె గోపాలన్ విమర్శ

కెలికేరి, ఫిబ్రవరి 4 కమ్యూనిస్టు పార్టీ హింసాకాండ సాగించినదంటూ "శత్రు వర్గాల"వారు చేసిన ఆరోపణలను ఇండియా కమ్యూనిస్టు పార్టీ పార్లిమెంటరీ వ్యూహానికి సభ్యుడు శ్రీ ఎ కె గోపాలన్ ఈ రోజున ఖండించారు

కన్నూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలోను, కన్నూర్ శాసనసభా నియోజక వర్గాలలోను గెలుపొందిన అభ్యర్థులకు జరిగిన విందులో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు

శ్రీ గోపాలన్ ఇంకా ఇలా అన్నారు - "హింసాయుతమైన పోరాటం కొనసాగించడానికి కమ్యూనిస్టు పార్టీ ఎట్టి పన్నాగాలు చేయడం లేదు అట్టి తలంపుకూడా కమ్యూనిస్టు పార్టీకి లేదు ఎక్కడైనా హింసాకాండ జరిగితే అన్ని రాజకీయ పక్షాలకు ప్రాతినిధ్యం వహించే సంఘం పరిశోధన జరపాలి కమ్యూనిస్టుపార్టీ సభ్యులలో ఎవరికైనా అట్టి హింసా కాండతో సంబంధం ఉన్నట్లు ఋజువు అయితే వారిని కమ్యూనిస్టు పార్టీనుండి తొలగించడం జరుగుతుంది హింసాకాండ జరగకుండా నిరోధించడానికీ, అణచివేయడానికి కమ్యూనిస్టుపార్టీ ఇతర పక్షాలతో సహకరిస్తుంది"

రెండు రాష్ట్రాలలో మంత్రి వర్గం నిర్మించడానికి కాంగ్రెసు పార్టీ చేస్తున్న ప్రయత్నాలపై శ్రీ గోపాలన్ ఇలా వ్యాఖ్యానించారు - "కాంగ్రెసుతో పోటీచేసి గెలుపొందినవారు సహకరిస్తే తప్ప కాంగ్రెసుపార్టి మంత్రివర్గం నిర్మించలేదు అట్టివారు కాంగ్రెస్‌తో సహకరించడం ప్రజలకు ద్రోహం ప్రజాభిప్రాయంపట్ల గౌరవం ఉన్నటయితే ఎన్నికలలో వీగిపోయిన కాంగ్రెసుపార్టీ మంత్రివర్గం రాజీనామా సమర్పించాలి రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలి"

త్వరపడి మలబార్ కవులు చట్టం అమలు పరచడం తగదని హెచ్చరిస్తూ మలంపుజా ప్రాజెక్టు నిర్మాణం నిలిపివేయడం మలబార్ పట అన్యాయమని శ్రీ గోపాలన్ అన్నారు

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశానికి వాయిదా

కాశీ ఫిబ్రవరి 5 ఫిబ్రవరి 9 నుండి 11 వ తేదివరకు కాశీలోజరపడానికి నిశ్చయమైన ఇండియా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యనిర్వాహక వర్గసమావేశాన్ని అనిర్మితంగా వాయిదా వేసినట్లు కార్యవర్గ అధ్యక్షుడు ఆచార్య నరేంద్రదేవ్ ఈ రోజు ప్రకటించారు ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలు ప్రకటించడం ఆలస్యంకావడమే దీనికి కారణమని కూడా ఆయన ప్రకటించారు

ఏదైనా యింతవరకు వెలువడిన ఫలితాలదృష్ట్యా వివిధ రాష్ట్రాలలోని రాజకీయ పరిస్థితిని పరిశీలించేనిమిత్తం కార్యనిర్వాహక వర్గ సభ్యులలో అడుసుమాత్రం ఫిబ్రవరి 8 వ తేదిని ఇక్కడ సమావేశం జరుపవచ్చు వారిలో ఆచార్య నరేంద్రదేవ్, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామమనోహర్ లోహియా, శ్రీ అశోక్ మెహతా కూడా ఉన్నారు

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ ఇక్కడనుండి మదరాసుకు బయలుదేరి వెళ్లారు మదరాసులో తమ పార్టీ సభ్యులతో ఆ రాష్ట్ర రాజకీయాలు గూర్చి చర్చలు జరుపగలమని ఘోష్ అన్నారు

పార్లమెంటుకు ప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు శాహీ ఎన్నిక

హిందూ మహాసభ ప్రచార కార్యదర్శి లాహిరీ ఓటమి

బొంబాయి, ఫిబ్రవరి 5: నేడు పార్లమెంటుకు ఎన్నిక అయిన వారిలో సుప్రసిద్ధ భారతీయ శాస్త్రజ్ఞుడు డా॥ మేఘనాథ్‌సాహా ఒకరు ఈయన న్యాయవ్యవస్థ కలకత్తా నుంచి యునైటెడ్ పోపలిస్టు సంస్థ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెసు అభ్యర్థి ప్రభుదయాళ్ హిమ్మత్ సింగ్‌ను ఓడించారు. యునైటెడ్ పోపలిస్టు సంఘం పార్లమెంటులో పొందించిన ప్రథమ విజయం ఇదే

అఖిల భారత హిందూ మహా సభ ప్రచార కార్యదర్శి అశుతోష్ లాహిరీగారు నేడు కల్నా-కౌట్వా (పశ్చిమ బెంగాల్) నుంచి పోటీ చేసి, కాంగ్రెసు అభ్యర్థి అబ్దుస్ సత్తార్ (ప్రస్తుత సభ్యుడు) చేతిలో ఓడిపోయినారు మధ్యభారత్‌లో గూనా నుంచి పోటీ చేసిన మధ్యభారత్ కాంగ్రెసు అధ్యక్షుడు గోపీకృష్ణ విజయవర్గీయ నేడు హిందూమహాసభ అభ్యర్థి బి జి దేశ్‌పాండేచేతి ఓడింపబడ్డారు

నేడు పార్లమెంటుకు ఎన్నికైన కాంగ్రెసు వారిలో గాంధీ సిద్ధాంతి వారి ఎస్ ఎన్, అగర్వాల్, ఢిల్లీ రాష్ట్రకాంగ్రెసుకార్యదర్శి సుభద్రా జోషీ ఉన్నారు

ఎన్నికైన కాంగ్రెసువారు: బీహార్—బినన్ బిహారీవర్మ, ప్రభాత్ ఇంద్రిబోస్, హరికిషోర్, ప్రభ్వీర్ ప్రకాశ్, రామ్ ధనీరామ్, పశ్చిమ బెంగాల్—రామానందదాస్, అబ్దుస్ సత్తార్, పంజాబ్—మిహన్ సింగ్ బ్రాహ్మీ, వీరేంద్రకుమార్, మధ్యప్రదేశ్—ఎస్ ఎన్ అగర్వాల్

ఇతరులు వాయవ్య కలకత్తా—మేఘనాథ్‌సాహా (యు ఎస్ పి) తూర్పు త్రిపురా—దశరథ దేవ్ (కమ్యూనిస్టు) గూనా—బి జి దేశ్‌పాండే (హిందూ)

బ్రిటిష్ ఖజానామంత్రితో శ్రీ దేశముఖ్ సంప్రదింపులు

లండన్, ఫిబ్రవరి 5: భారత ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు నేడు బ్రిటిష్ ఖజానామంత్రి బట్లర్‌తో స్టర్లింగ్ ప్రాంతం సమస్యలను గూర్చి చర్చించారు

పిర్మిటు పార్లమెంటు కామన్స్ భవనంలో ఖజానామంత్రిమందిరంలో కలుసుకొని, ఒక గంట సేపటి పైగా మాట్లాడారు తిరిగి సమావారంగారు నేడు కలుసుకుంటారు.

ఇంతకుపూర్వం శ్రీదేశముఖ్ బ్రిటిష్ ఖజానామంత్రి బట్లర్‌కు ఇండియా భవనంలో విందు ఏర్పాటుచేశారు ఈ విందులో హైకమిషనర్ శ్రీకృష్ణమీనన్ రష్యాలో భారతి రాయబారి శ్రీ ఎస్ రాధాకృష్ణన్ గార్లు గూడా పాల్గొన్నారు

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 6: నేటి మధ్యాహ్నం 3 0 గం కు బొంబాయి వెండి బంగారు మార్కెటు ధరలు: వెండి (100 తు) రు 192 5-0, బంగారం (10 తు) రు 104-10-0, పూర్తిగా 1 కి రు 74-14 0

పశ్చిమజిల్లాలో నీరావిక్రయం

తణుకు, ఫిబ్రవరి 5: పశ్చిమ గోదావరిజిల్లా కలుగోటి పని వారి సంఘ ప్రతినిధివర్గం తూ గో జిల్లాకు శాసనసభ్యులనిమిత్తం జిల్లా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని కలుసుకున్నారు. పశ్చిమ గోదావరిజిల్లాలో అంతటా నీరా విక్రయించడానికి అనుమతించవలసినదని ప్రతి నిధి వర్గం కాకు ప్రభుత్వాన్ని కోరారు బహుకారసంఘాలలో సభ్యులైనవారు బహుకార సంఘాలద్వారా మాత్రమే నీరా విక్రయించడానికి, చెట్లు తీయడాలు చేయడానికి అనుమతించక తుద్వనిమేత కాకానంత్రి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

మదరాసు ధరలు

మదరాసు ఫిబ్రవరి 6

బంగారం పెండింగ్ మార్కెట్టు 1 గంటకు కడకటు 1 కి వెయ్యదుకాన్నూ పేర్చులాక్షులోపల రు 75 6 0 పెట్టుబంగారం తులం 105 14 0 మూడు బంగారం 104 4 0 పేపరుపెండ్ తులం 100 8 (34) 194 0 0 పెండ్ తులం 1 8 2 0 0

వేరుశెనగ: (531 కా 1-8 ఎక్సుబోస్ గిడంగుడు పెండింగ్ పేర్చులాక్షులో మరో) గ్రామ్ తవడకు రు 166-187 8 0

పేపరుపెండింగ్ ఎక్సుపెండ్ కిలో 3½ (500 గ్రా) రెడ రు 340 341 ఫిబ్రవరి .. రు 341 0 0 మార్చి .. రు 343 0-0 ఏప్రిల్ మే జూన్ 347 0 0

పెండింగు మార్చి (37½ కొనుగు గం కట్టు) కొంటలో పరుగు రు 30-0 9

ఆముదం

500 కొనుగు గం అడుగు ఒకటకి తమకట్టూర్ రు 410 0 4 "తరపాత్రపేం" పాడుకోడు

పండదారా

తెల్లపువ్వు (3 అందరు) రు 39 0 4 "హోస్పేట" .. 88 14-- పాడుకోడు 95 8-- మాండ్యం రు 87 4--



హైద్రాబాద్‌లో కాంగ్రెస్ మంత్రివర్గం

సోషలిస్టు నాయకుని అభిప్రాయం

హైదరాబాదు ఫిబ్రవరి 4 శాసనసభలో తిపుకల కొత్త మెజారిటీతో కాంగ్రెసుపార్టీ అయినుకు అయిదేండ్లు పడపడం కష్టమని హైదరాబాదు సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు బి యాస్ మహాదేవసింగుగారు ఇవాళ చెప్పారు

హైదరాబాదులో సుస్థిర మైన ప్రభుత్వానికి అవకాశాలు ఆశ్చర్యలేనీ పరిస్థితిని గమనించి, సంస్థాన శ్రేయస్సుకు అనుకూలమైన ఏదోఒక పరిష్కారమార్గం చూడడం దక్కనీ భావవాదులందరికీ ఇప్పుడో చాలా సముచితమనీ సింగుగారు పత్రికల కొక ప్రకటన యిస్తూ చెప్పారు

తమ పార్టీని గురించి ఆయన ఇలా అన్నారు "మేము మా బలాన్ని గురించి తేలికగా అంచనా వేసుకొన్నాము ఎన్నికల్లో మా పెనుకంజకు అదికూడ ఒక కారణం పగటున మా అభ్యర్థులకు పడిన వోట్ల శాతం సంతృప్తికరంగానే ఉన్నది కాని ఆ పడిన వోట్లకూ, మావారు గెలిచిన స్థానాలకూ మాత్రం ఎక్కడా పస్వ్యయం కుదరడంలేదు మాపాలిటికి ప్రబలమైన పోటీదారులుగా అనుకొన్న బొంబాయిలోనూ, కరీంనగరు జిల్లాలోనూ మా అభ్యర్థులు తిన్నెబ్బలు కూడ మా పార్టీ అపజయానికి కొంతకు కొంత కారణమవచ్చు"

హైదరాబాదు విద్యార్థుల సానుభూతి సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 4 పరీక్షలు సమీపించినందుకు ఖైరతనగా మూడురోజులబట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు సాగిస్తున్న సమ్మెకు సానుభూతిగా హైదరాబాదులోని వివిధ కళాశాలల విద్యార్థులు ఇవాళ తరగతులకు వెళ్లడం మానుకొన్నారు రుసుం హెచ్చింపును రద్దుచేయమని నినాదాలు చేస్తూ విద్యార్థులు నగరంలోని ముఖ్య వీధులన్నింటిగుండా ఊరేగింపు వెళ్లారు చివరకొక సభజరిపి, అధికారులు తమ కోరికను తీర్చవలసి సమ్మె సాగించడానికి నిశ్చయించారు

పంగతి మనవిచేసుకోవడానికి ఉస్మానియా విద్యార్థుల ప్రతినిధివర్గంవల్లికి ఉపాధ్యాయులవారు దర్శనమే ఇప్పించలేదని హైదరాబాదు విద్యార్థి యూనియన్ కార్యదర్శి అన్నారు

క్రీడా రంగం

ప్రపంచ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు

బొంబాయి ఫిబ్రవరి 5 ప్రపంచ టేబుల్ టెన్నిస్‌టూర్నమెంటువందు నేడు స్వీడ్లింగ్ కప్ పోటీలో హంగరీ జట్టు, ఇంగ్లండుజట్టును 5 4 ఆటలలో ఓడించి కప్‌ను పొందింది కార్బిలన్ కప్ జపాన్ జట్టునకు లభించింది స్వీడ్లింగ్ కప్‌లో హంగరీకి ఎక్కువ పాయింట్లు వచ్చినవి ఆ తర్వాత ఇంగ్లండునకు ఎక్కువ పాయింట్లువచ్చినవి ఇందులో గ్రూపు 'ఎ' యందు ఇండియాకు వాల్లభస్థానం లభించింది

హైద్రాబాద్ బాడ్మింటన్ టూర్నమెంటు

హైద్రాబాద్, ఫిబ్రవరి 5 నీలాఫల్కండి రిక్రియేషన్ క్లబ్బు బాడ్మింటన్ టూర్నమెంటు నందు నేడు రైల్వే రిక్రియేషన్ క్లబ్బు ఆంధ్రపైల్వు జట్టును ఓడించింది డబుల్సునందు యూనిక్ల్బరల్ అపోనియేషన్ జట్టు మహమూద్ సుడా పోటీ క్లబ్బు జట్టును ఓడించింది సింగిల్స్ ఫైనల్సు జట్టు, ఎస్ ఆర్ పి బిని ఓడించింది

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దినక, పచిత్ర వార, భారతిమాసపత్రి లను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను

ఊరు	(జిల్లా)
హుజూర్ నగర్	హైదరాబాద్
కరీంనగర్	"
బాపట్ల	గుంటూరు

మేనేజరు ఆంధ్రపత్రిక

భారత లక్ష్మీ బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము: 1929)

రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం

సెంట్రల్ ఆఫీసు మద్రాసు

సీజన్ డిపాజిట్లు

ప్రస్తుతము తిరుగు సుదవారించిన వడ్డీరేట్లతో మూడు మొదలు ఆరు మాసములు వాయిదాకు సీజన్ డిపాజిట్లు అంగీకరింపబడుచున్నవి

(a) రు 5000/-వరకు 8¼% p a.
(b) రు 5000/-కు మించిన మొత్తములకు 8½% p a
(c) రు 25000/- కు మించిన మొత్తములకు 8¾% p a

ఆరుమాసములకు మించిన వాయిదా డిపాజిట్లకు పైన పేర్కొనబడిన వడ్డీరేట్లపై 0-4 0% అదనపువడ్డీ యివ్వబడును వివరములకు మా కార్యాలయములకు వ్రాయండి. ప్రార్థన

మద్రాసు, వేంకటరత్నం
27-12-51 మేనేజింగు డైరెక్టరు

దక్షిణ రైల్వే

కోయంబత్తూరు ట్రాఫిక్

పెద్దపద్ద 1952 వ సం॥ ఏప్రిల్ 1 వ తేది నుండలు 1953-వ సం॥మార్చి 31-వ తేదివరకు గుడ్సు ట్రాఫిక్ మెంటు పనికి పీజు చేసిన వెండర్లు రాయపురములోని దక్షిణ రైల్వే రీజియనల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు నుండి 1952 వ సం॥ ఫిబ్రవరి 18 వ తేదీ సోమవారము పగలు 12 గంటలవరకు తీసుకొనబడును వెండరు ఫారములు, కంట్రాక్టు జనరల్ కండిషనులు కాంటిఖరీదు క్రింద ఒక్కొక్క కాపీకి రు 1-లు చెల్లించి, రాయపురములోని దక్షిణ రైల్వే రీజియనల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు నుండి గాని పొందవచ్చును

వి. శేషశంకరన్,
రీజియనల్ ట్రాఫిక్
సూపరింటెండెంటు

వెండర్లు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

యూనివర్సిటీ కాంటీన్‌లో

ఆంధ్ర యూనివర్సిటీ కాంటీన్ వద్దనున్న 1-వ సర్టిఫికేట్ స్టోర్సు వద్దను, మెట్లకు దగ్గరగా ఉన్నను వేయుటకుగాను నీలు పనికి వెండర్లు కావలెను లోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రార్ గారిచే 1952 వ సం॥ ఫిబ్రవరి 25-వ తేదీ సోమవారము పాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును షేడ్యూల్సు, స్పెసిఫికేషనులు జాబు ఖరీదు క్రింద రు 2/ లు చెల్లించి, దరఖాస్తుమీద ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారునుండి పొందవచ్చును

డిప్యూటి రిజిస్ట్రారు

దక్షిణ రైల్వే

పరిసరపు బండ్ల నర్వీసు - 20వ రద్దుచేయబడినది

ఇపుడు మద్రాసు బీచినుండి

పాయంత్రము 3-వ గంటలకు బయలుదేరి తాంబరమ్ పాయంత్రము 4 41గంటలకుచేరు ఎలెక్ట్రిక్ ట్రెయిన్ నం ఇ 205 రు, 1952 వ సం॥ ఫిబ్రవరి 15 వ తేదీనుండి రద్దుచేయబడును

ఘనసారచందిని

ఎరుపు తెలుపు, పసిమి, చురుకుగల ఫీల కనుపువ్యాదులను అందించును నీసా 2/4 అనుపానమునకు ధరించి అతు నీసా రు 1/ ప్రత్యేక ఏ ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజము పెరిదేవి (నెల్లూరు జిల్లా)

భారత దేశపు ప్రథమ ఎన్నిక

టైగర్ డిస్టిలరీ జిన్లు

బొంబాయి ప్రదర్శనలో చూడండి

6 హెచ్ పి రు 1385/-
10 హెచ్ పి రు 1850/-
22 హెచ్ పి రు 2625/-

* ఎక్కువ అమ్మకయలు * రెడీ స్టాకులు విడిభాగములు, సర్వీసు గ్యారంటి

హిందూస్తాన్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్

58/బి సెకండ్ లైన్ బీచ్ మద్రాస్
హెడాఫీసు: పో బా నం 627 బొంబాయి

MAS

సున్నా రన్స్ కొసమే ఆడుచున్నావా!

తరువాత కాల్గేట్ డెంటల్ క్రీముకు అభినందనములు

ఇప్పుడు! భోజనమయిన తక్షణమే దంతములను శుభ్రముచేసిన దంతశాస్త్రమునుసరించి

కాల్గేట్ డెంటల్ క్రీము దంతక్షయమును పూర్తిగా ఆపును

గొప్పదైన యూనివర్సిటీలలో వందలకొలది జేమ్సు మీద రెండు సంవత్సరముల తరబడి చేసిన పరిశోధనల వలన దంతములను భోజన సంతరమ కాల్గేట్ డెంటల్ క్రీముతో శుభ్రము చేయుచున్న యెడల దంత క్షయము బాగా ఆగిపోవునని రుజువు చేయబడినది: ఆరోగ్యమునకు తదితర గృహ చికిత్సా వద్దతుల కంటే ఇది ఎక్కువ ఉపయుక్తమైనది చురుకుగా వ్యాపించు జీవి సురుగు దంతమూల సందులలో చేరు ఆహార వలుసులను వెదలించి నోటి దుర్గంధము లేకుండాచేయును:

- దంతములు శుభ్రము చేయు
- నమ్మదగే దుర్వాసనగూడా పోవు
- అతుకు కాల్గేట్ డెంటల్ క్రీముకు వాడి దంత
- క్షయము ఆపుటకు సహాయపడుడు

COLGATE RIBBON DENTAL CREAM

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St, Madras.

ఆంధ్రరాష్ట్ర సమస్య

నూత్న శాసనసభ సభ్యుల కర్తవ్యం

విజయవాడ, ఫిబ్రవరి 4 సుమ్మిడి దల వెంకటసుబ్బారావుగారి లేఖ వ్రాస్తున్నారు

ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రరాష్ట్ర స్థాపన సాధ్యమా? మంచిదా? అని ప్రశ్నిస్తున్నారు

ఒక వైపు శ్రీ స్వామి సీతారామ్ గారు సత్యాగ్రహంతో దీనిని ఆత్మాహుతి పడుచున్నారు ఇంకో వైపు కాంగ్రెసు ఆంధ్రదేశంలోను, తెలంగాణాలోను బాగా దెబ్బతినడంచేత ఢిల్లీ పెద్దలకి మనపై ఆగ్రహం వస్తుందనీ, ఆంధ్ర రాష్ట్రం విడదీస్తే ఇదా కాంగ్రెసేతర ముఖ్యంగా కమ్యూనిస్టు రాష్ట్రం అవుతుందనీ, మరి కొందరు భయపడుతున్నారు కాకపోయినా, సంకోయాత్మ లవుతున్నారు

కాని నా అభిప్రాయంలో, యీ రెండు అతివాదాలకి అవకాశంలేదు శ్రీ స్వామి సీతారాంగారి సత్యాగ్రహ మార్గంయొక్క మంచి చెడ్డలు గూట ఎట్లాగున్నా, ఆయన ఉపవాసపరిత్యాగ, అంతకుముందు, తిరుపరి ఆయన ఉపన్యాసాలద్వారా, యీ రాష్ట్ర సమస్యను ఆయన ఈ సమయంలో ప్రజల దృష్టిలోను, ప్రభుత్వ దృష్టిలోను ముందుకు తెచ్చారు అందుకు వారు వందనీయులు

కాని యీపరిస్థితిలో రెండో సత్యాగ్రహమున్నూ కూడదని నాసిద్ధాంతాభిప్రాయము ఇందుకు చాలా కారణాలున్నాయి కాని ముఖ్యమైనది ఇప్పుడు యెన్నికలలో కృతకృత్యులైన శాసనసభ్యులు ఏ పార్టీ వారైనా సరే, వారు ప్రజాప్రతినిధులు ప్రజల నొట్ల వల్ల యెన్నుకోబడ్డారు కనుక ఆంధ్రరాష్ట్రానికి సుముఖులేఅంటారు "ఆంధ్రరాష్ట్రం కావాలంటే—" అనేనినాదాలు చేసినవారే అట్టివారికి కాస్తగడువు యివ్వాలనడం న్యాయం మనమిప్పుడేమి చేసి యీ ప్రజాప్రతినిధుల ద్వారాను, శాసనసభలద్వారాను జరిపించడంన్యాయం, అవసరం కాదనోల్లంఘన తలపెట్టడానికి యిదేమీ విదేశ ప్రభుత్వంకాదు మహాక్రమబోర్డు స్థాపించబడిన స్వతంత్రభారతి రిపబ్లికుకు యిప్పుడే రెండేండ్లు నిండేయి అట్లాంటప్పుడు మన వ్యక్తిగత ప్రయోజనములకై రాజ్యధిక్కారం సాగించడం చిన్నబిడ్డగొంతుకలో పడ్డగింజవయ్యేడంవలెఅవుతుంది ఇంతికీ, ఏ గ్రహానికైనా ముందు కాస్త్రీయచర్యలన్ని ప్రయత్నించి, వాటివల్ల నిష్ప్రయోజనమని ఎరిగిన తర్వాతనే అవసరముంటుంది ఇప్పుడింకా క్రొత్తశాసనసభలు, పార్లమెంటు, నూతనాధ్యక్షుడు, ఏర్పడే స్థితిలో, మనం మన ఆంధ్రరాష్ట్ర విషయమై యెట్టి తొందరపాటును చూపరాదు ఇంకా చట్టరీత్యా చేయదగిన చర్యలు చాలా ఉన్నాయి లోగడ గాంధీగారోళ్లుడు కూడా, లండను వెళ్ళి, రౌండ్ టేబుల్ సభ జరుపుతూ ఉండగా బ్రిటన్‌లో పార్లమెంటు ఎన్నికలు వస్తే, అవన్నీ లార్డ్ అయ్యేవరకు మౌనం ధరించారు ఏ దృష్యా మాచివా, యిప్పుడు సత్యాగ్రహోద్యమానికి యేవిధమైన ఔచిత్యమున్నా అనుపడదు

కాని యింతమాత్రంచేత మనమంతా స్వరాష్ట్ర విషయమై అస్త్రసన్యాసం చేయ్యాలనడం కూడా సరియైనమార్గం కాకపోదు ఇప్పుడిందుకై యెట్టిప్రయత్నమున్నూ కూడదనేవారు రెండు కారణాలు చెప్పతారు 1 ఢిల్లీకి కోపంవస్తుంది 2 ఆంధ్ర రాష్ట్రం కమ్యూనిస్టు రాష్ట్రం అవుతుంది ఈ రెండు కారణాలు ముందు మనం కొద్దిగా విచారించాలి

కాంగ్రెసుకు ఓటిచ్చకపోతే ఢిల్లీకి కోపంవచ్చింది కనుక ఢిల్లీ యిప్పుడు మనకు సుముఖంగా నుండనివి యీసంకయాత్మలభయం కాని ఢిల్లీకి కోపం యెందుకు రావాలి? నెహ్రూకిమట్టుకు యిదొక ప్రజాశాసనమని తెలియదా? భాషారాష్ట్రాలు యివ్వకపోవడమే ఈ ఓటమికి ప్రబల కారణమని శంకరరావుదేవ్ ఒప్పుకోలేదా? నెహ్రూ తిన ఆంధ్రజేళ్ళ యాత్రలో రాష్ట్రసాధన విషయమై కొంతైనా సుముఖత్వం, సరిపత్వం చూపిస్తే పాపం! కాంగ్రెసుకు ఇంత అధ్వాన్న పుష్టి రాకుండేదని యిప్పటికి ఢిల్లీకిమాత్రం తెలిసి రాలేదా?

ఈ ఎన్నికలలో ఆంధ్రరాష్ట్రప్రసక్తే లేదంటారు మిత్రులు శ్రీ సంజీవరెడ్డిగారు మరి అరవరాష్ట్రానికై పోట్లాడేరా? ఆంధ్రప్రజానీకమంతా?

ఢిల్లీవేలెలు ప్రజాస్వామిక సూత్రానికి బద్ధులు ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, శిరసావహించే స్వభావం కలవారు జిన్నా ప్రభృతులు పాకిస్థాన్ కావాలంటే ఒప్పుకున్నారు కదా! మన ఆంధ్రరాష్ట్ర విషయమై అడ్డు వస్తారా? అందులో పాకిస్థాన్ కాంగ్రెసుకి ఇష్టంలేనిది భాషారాష్ట్రాలు, ఆంధ్రరాష్ట్రం, భారత ప్రభుత్వం, నెహ్రూ ప్రధాని, జాతీయ కాంగ్రెసు, పదిపది అంగీకరించిన విషయమున్నూ, ఇప్పుడు మన ప్రజాప్రతినిధులు ఆంధ్రరాష్ట్రం కావాలంటే ఢిల్లీవారికి కోపం వస్తుందంటే హాయ్ పోయ్ పదం వారు వస్తూవున్నవారల్లనుబట్టి ఢిల్లీ యిప్పుడు ప్రజాభిప్రాయాన్ని బాగానే గుర్తిస్తూ ఉందని, కాని మన క్రొత్త ఎం ఎల్ ఏ అప్పుడేతిమయెన్నికవాగ్దానాలనువిస్మరించి మద్రాసు మంత్రిత్వాపాత్రయంలో పడిపోతున్నారనీ, తెలుస్తూంది

కమ్యూనిస్టు రాష్ట్రం

పైకెస్సిక రెండవ కారణం మన వాళ్లని మరింతగా బలాపెట్టిస్తూందట! కాని నిజంగా కమ్యూనిస్టు రాష్ట్రం అయితేమాత్రం వాళ్లు ప్రజాస్వామిక పద్ధతుల ననుసరించి, ప్రజలచే యెన్నుకోబడినంతవరకు మనం ఎందుకు గాభరాపడాలో బాగు బోధపడదు ఎవెంట్లీ! ఆంధ్ర జిల్లాలనుంచి ఎన్నికైన కమ్యూనిస్టుల కంటే కమ్యూనిస్టేతర పార్టీల సభ్యులు యించుమించు రెట్టింపుగానే ఉన్నారు యికపైనా వీరు తమతమ వ్యక్తి భేదములను వెనకబెట్టి, స్వరాష్ట్ర విషయమైనా ఏకీభవింపలేరా? లోగడవలెనే యిప్పుడు కూడా వీరిలో వీరు కలహించుకో వచ్చుకాదను కాని గత అనుభవాన్ని బట్టి అయినా, వీరి సహకారము వీరు మార్చుకోకూడదూ? అందులో కలహాకారులు పలువురిప్పుడు రంగస్థలంలో లేకుగడా? తిరిగి అదే ఆటఅయితే, అప్పటి మాటఅప్పుడు! ఈసమయంలో వివిధ పార్టీ నాయకులు ఏకీభవ్యానికి రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి సంభాషణలు జరుగుతున్నాయి సంతోషం అట్లాంటప్పుడుఆంధ్రరాష్ట్ర విషయమై వీరందరును ఒకతాటిమీదికి రమ్మనమని చెప్పడం మన ధర్మం ఇందుకు కమ్యూనిష్టు పార్టీవారైనా వ్యతిరేకించరు కమ్యూనిష్టు లిప్పుడు పదవులకొరకు ప్రాకులాడుతున్నట్లు కనుపించరు ఇతర పార్టీలవారంతా కలిసి ఆంధ్ర రాష్ట్రానికి ప్రయత్నించి, ఆంధ్ర మంత్రివర్గం ఏర్పరిస్తే, కమ్యూనిష్టులు అడ్డురారు పరిగదా - సంతోషంగా నూతన శాసనసభలో ప్రతిపక్షవర్గం అలంకరిస్తారు ఇందుకు మారుగా యిప్పుడు ఆంధ్రరాష్ట్ర స్థాపన కాకపోతేనే యీ ప్రాంతమంతా కమ్యూనిష్టుమయం అవుతుందన్న సంగతి కూడా మన మీ సందర్భములో మరచి పోకూడదు

మిశ్రమ మద్రాస్

ఇటు కమ్యూనిష్టులతో కాని, అటు కాంగ్రెసుతో కాని, మిశ్రమ మద్రాసు మంత్రివర్గము నేరాటు చేయుటకు మన మిత్రులు పలువురు ఆలోచనలు జరుపుతున్నట్లు పత్రికలు తెలుపుతున్నాయి తిరిగి ఇంకొక మిశ్రమప్రభుత్వంవస్తే అందులో ఆంధ్రులబలం యెంతవుంటుందో ముందు గానే యోచించుకోవడం అవసరం

కమ్యూనిష్టులు, కమ్యూనిష్టు అభిమానులు, మొత్తం 90 మందిని కేటాయింపుచేసి మంత్రివర్గ మేర్పరచినా, నూతన మంత్రివర్గంలో 285 మంది ఉంటే, వారిలో (అంటే ఆ నూతన ప్రభుత్వసభ్యులలో) ఆంధ్రులు సుమారు 90 మంది, ఆంధ్రేతరులు 195 మంది ఉంటారు ఆంధ్రేతరులు ఎప్పుడూ వాళ్ళమాటనే చెలాయించుకో గలుగుతూ ఉంటారు ఆంధ్రులలో కూడా పర్కార్లు, రాయలసీమ విభేదాలను పెంచి, యథాప్రకారంగా వారిఆటలు సాగించుకొంటూ వుంటారు

అందుచేత ఏమైనాసరే మన ఆంధ్ర శాసనసభ్యులు తములోతాము సంప్రదించుకొని ప్రజానాయకులను గూడా సంప్రదించి, ఆంధ్రరాష్ట్ర సాధనవిషయమై వెంటనే తీర్మానము చేర్పరచుకొని, అటుల ఆదరించుట అవసరక కర్తవ్యము ఈ విషయమై వీరయేమాత్రం ఆలస్యం చేయరని ఆశిస్తున్నాను

విశాలాంధ్ర నిర్మాణం

నూతన శాసన సభాసభ్యులకు ఆంధ్ర విద్యార్థి సంఘసూచన

రాజమండ్రి ఫిబ్రవరి 4 న అఖిలాంధ్ర విద్యార్థి కేంద్ర కార్యాచరణ సంఘమునిన్న సాయంత్రం (8 2 52 తేదీ) రాజమండ్రి ఉదయా ట్యూటోరియల్ కాలేజీలో శ్రీ వై భాస్కరరావు మూర్తిగారి అధ్యక్షతన సమావేశమై "ముక్కోటి ఆంధ్ర ప్రజానీకమ యొక్క వాంఛ విశాలాంధ్ర నిర్మాణమే"నని, అందుకుగాను మద్రాసు రాష్ట్ర ఆంధ్రజిల్లాల నుంచి ఎన్నుకోబడిన శాసన సభ్యులూ - తెలంగాణా నుంచి ఎన్నికైన శాసనసభ్యులూ తక్షణమే విశాలాంధ్ర నిర్మాణమునకు తీర్మానించాలనీ, ఇందులో ఒరిస్సా-మధ్య ప్రదేశ్-మైసూరు రాష్ట్రాలలో గల ఆంధ్ర ప్రాంతములనుండి ఎన్నికైన వారిని కూడ పిల్లా పెండుకు ఆహ్వానించాలనీ కోరారు విశాలాంధ్ర సాధనకు ప్రాతిపదికగా మద్రాసు రాష్ట్రములోని 12 జిల్లాలతోను తక్షణమే రాష్ట్రము యేర్పాటు చేయవలసినదిగా, శాసనసభలో తీర్మానము చేయించవలసినదిగా, నూతన శాసన సభ్యులను హెచ్చరించారు విశ్వ ఆంధ్రోద్యమాన్ని నిర్మించవలసినదిగా స్వామి సీతారాం మున్నగు ప్రముఖులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థులంతా యిందులో పాల్గొని ప్రధాన పాత్రి వహించాలని కోరుతూ ఏకగ్రీవముగా తీర్మానించారు (స్వ వి)

సినీ ఉద్యోగుల సమావేశం

ఆంధ్ర సినీ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 24 తే విజయవాడలో జరుగుతుందని, సంయుక్త కార్యదర్శి కె సూర్యనారాయణగారు తెలుపుతున్నారు ఈసంఘాన్ని దృఢతరంచేయడం గురించి ఈ సమావేశంలో చర్చింపబడుతుందట.

ప్రజాపార్టీ, కృషిక్ పార్టీ కాంగ్రెస్‌లోచేరికాంగ్రెస్‌ను బలపర్చాలి

కొందరు ఆంధ్రప్రముఖుల సూచన

విజయవాడనుంచి దంటు శ్రీనివాస శర్మగారిలా వ్రాస్తున్నారు కమ్యూనిస్టులతో పొత్తు కుదుర్చుకొని, సంకీర్ణ ప్రభుత్వం స్థాపించవలెనని ఆంధ్ర ప్రజాపార్టీ నాయకులు తీవ్రమైన ప్రయత్నాలు సాగిస్తున్నట్లు వార్తా పత్రికల ద్వారా తెలుస్తున్నది ప్రజాపార్టీని గెలిపించినవోటర్లు కమ్యూనిస్టుపార్టీతో పొత్తు కుదుర్చుకోవలసినదని తమ అభ్యర్థులకు శ్రీముఖం ఇచ్చారా? కాంగ్రెసులో అవినీతి ప్రబలుతున్నది కాంగ్రెసు బల్లమీద మెజారిటీ ఉండటంచేత నిరంకుశం అయిపోయింది సమర్థమైన ప్రతిపక్షం ఉండటం ప్రజాస్వామ్య ప్రభుత్వం పెక్కమంగా నడవడానికి అవసరం అని ప్రజాపార్టీ నాయకులు ప్రచారంచేస్తే ప్రజలలో కొందరు వారి అభిప్రాయం సమంజసంగానే ఉన్నదని కొన్ని నియోజకవర్గాలలో వారిని గెలిపించారు ప్రజాపార్టీవారు ఎన్నికలకు పోటీచేసేటప్పుడు ప్రభుత్వ భారం వహించవలెనే ఉద్దేశం ఎంతమాత్రమూ వారికి లేదు ప్రభుత్వ భారం వహించడానికి కావలసినన్ని స్థానాలకు వారు తమ అభ్యర్థులను నిలబెట్టనూలేదు ఇప్పుడొక గాలివాటుగా, చాలామంది కమ్యూనిస్టు అభ్యర్థులు గెలవడం తటస్థించే టప్పటికి వారితో పొత్తు కుదుర్చుకుంటే ప్రభుత్వం కైవసం చేసుకోవచ్చునే దురాశే ప్రజాపార్టీకి కలిగినట్లున్నది కమ్యూనిస్టుపార్టీవారిని కౌగలించుకోవడం ధృతరాష్ట్రాలింగనం అనే సంగతి ప్రజాపార్టీ నాయకులు గ్రహించాలి ఆ కౌగిలింతలోనే ప్రజాపార్టీని ప్రజలను గూడా పాడిపాడి చేసేస్తారు కమ్యూనిస్టులు ప్రజాపార్టీవారుపోయి కమ్యూనిస్టులతో చేరడం మద్రాసు రాష్ట్రమునకే కాకుండా యావద్భారతదేశమునకు విపత్తుతెచ్చి పెడుతుంది అన్నగారు తిన పెత్తనం పొగనివ్వడంలేదని నీళ్ళ దుర్వ్యయం చేస్తున్నాడని నీళ్ళ తిమ్మిడు అలిగిబంది పోటుదొంగలతో కలిసి తన యింటిమీదికి దండెత్తటం ఎంతవివేకంగా ఉంటుందో ప్రజాపార్టీవారు కమ్యూనిస్టుపార్టీతో కలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటుచేయబూనడం అంతసమంజసంగా ఉంటుంది

"అతిరథప్రకృతానాం కర్మణామవిపత్తేః భవతిహృదయదాహీ కిల్మిషం తుల్యవిపాకః॥

గవినియైనను తలపెట్టినపుడు దాని పర్యవసానం ఏమౌతుందో కాగాలలో చించాలి తొందరపడి జొరబడితే ఆపని కల్యతుల్యమై విపరీతఫలమిచ్చి చచ్చేవరకు మనస్సుమనకాల్చి వేస్తుంది

ప్రతిసారి ఎర్పడే క్లిష్టపరిస్థితులలో ప్రజాపార్టీవారు కాంగ్రెసుతో సహకరించడం కంటే చేయదగిన పని లేదు కాంగ్రెసువారూ, ప్రజాపార్టీ వారు తమ తమ అభిప్రాయాలు, ఆశయాలు కొలవలు, మనస్పర్థలు ఉపసంహరించుకొని ఉభయులకు గౌరవభంగం లేనట్లుగా ఏకంగావడం దేశ మునకు శ్రేయోదాయకం అలా కుదరకపోతే ప్రజాపార్టీ వారు ప్రత్యేక ప్రతిపక్ష వరంగా ఉండటం నీతిగాని, కమ్యూనిస్టులతో గూడి ప్రభుత్వమును కైవసం చేసుకోవాలని యత్నించడం నీతి కాదు

ప్రజాపార్టీ కాంగ్రెసులో లీనంకావాలి

నూరంపల్లి నుండి బోద్దినపల్లి యజ్ఞనారాయణ శాస్త్రి గారిలా వ్రాస్తున్నారు:

"నూతన రాష్ట్రంలో యీ ఎన్నికలందు కాంగ్రెసేతరపక్షాల వారందరికీ కాంగ్రెసుకంటె హెచ్చు మెజారిటీ వచ్చినమాట వాస్తవమే అయినా యీ ఓటమివల్ల కాంగ్రెసు నశించిందనుకోవడం చాలా పొరపాటు అసలు యీ ఓటమికి కారణం, కమ్యూనిస్టుల పలుకుబడిగాని, వారి సిద్ధాంతాలపట్ల ప్రజల అనురాగంగాని కాదనీ, ప్రకాశం రంగా గార్లవంటి పెద్దలు కాంగ్రెసు విడవాడి ప్రత్యేకపార్టీలు పెట్టి ఎన్నికలలో కాంగ్రెసు నెదిరించి ఓటమి చీల్చడమేనని ప్రతివారికి తెలుసు మా గుడివాడ నియోజకవర్గంలో ఘనూరు 160 వేల వోట్లు పోలైనవి అందులో కమ్యూనిస్టులకు ఘనూరు 60 వేల ఓట్లు వచ్చినవి కాంగ్రెసు పూర్వంలాగా వుంటే ఆ లక్షఓట్లు కాంగ్రెసుకేవచ్చి కాంగ్రెసు అభ్యర్థి 40 వేల ఓట్ల మెజారిటితో గెలవడం జరిగేదిగదా! కాని యిప్పుడో కాంగ్రెసు ప్రజాపార్టీవారికి స్వతంత్ర అభ్యర్థులందరికీ డిపాజిట్లు గూడా దక్కకుండా పోయింది మిగతా నియోజకవర్గాలలో గూడా కాంగ్రెసు ఓటమికి యించుమించు యిదే కారణంగానే కమ్యూనిస్టుల పలుకుబడిగాదు

కమ్యూనిస్టులు యిప్పుడు ప్రజాపార్టీ పొత్తుకోసం స్వతంత్రులను చేరదీసుకోవడం కోసం ప్రాకులాడుతున్నారు ప్రకాశంగారి ప్రజాపార్టీ కమ్యూనిస్టులతో పొత్తు కలిసిందంటే స్వతంత్రులవలెనే, ప్రజాపార్టీకి నియామాలి సిద్ధాంతాలు లేవనే అనుకోవాల్సి వస్తుంది

ప్రకాశంగారు తాము ముఖ్యమంత్రిగాఉండగా ప్రవేశపెట్టిన మద్యనిషేధాన్ని రద్దుపరచాలని కమ్యూనిస్టుల కార్యక్రమం ఇంగుకు ప్రకాశంగారు ఎలాసమ్మతించగలరో తెలియకున్నది ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు "ప్రజాస్వామ్యపు" అని దుయ్యబట్టిన యీ కమ్యూనిస్టులే యీవారు ప్రకాశంగారిపార్టీ పొత్తుకు కోరడంలో అంతర్యమేమైనా పైకిమాత్రం కమ్యూనిస్టులు కేవలం అవకాశవాదులని తేల్తుంది

కనుక దేశ శ్రేయస్సుదృష్ట్యాప్రజాపార్టీ, స్వతంత్రులు తిదితిరపార్టీలవారు కాంగ్రెసుతో సహకరించి, రాష్ట్రంలో ప్రజోపయోగకరమైన సుస్థిర మంత్రివర్గాన్ని స్థాపించాలి"

ప్రజాపార్టీవారు కాంగ్రెసుతో సహకరించలేనియెడల ఏ పార్టీతోను కలవక తటస్థంగాఉంటే మంచిదని పట్టమూడి బలరామయ్యగారు సూచిస్తున్నారు

కృషిక్, ప్రజాపార్టీలు కాంగ్రెసులో కలవాలి

మద్రాసునుండి నాగేశ్వరరావు అనే విద్యార్థి యిలా వ్రాస్తున్నాడు

"కాంగ్రెసు, కృషిక్, ప్రజాపార్టీలు వీరికీతోడు స్వతంత్రులు యీ ఎన్నికలలో ఒకరితో ఒకరు పోటీచేయడమే కమ్యూనిస్టుల విజయానికి కారణం ప్రజాస్వామ్యమునకు వాటిల్లనున్న యీ ముప్పును తొలగించాలంటే కాంగ్రెసును సంస్కరించి పునర్జీవనం కల్పించుట అవసరం రంగా ప్రకాశంగార్లవంటి పెద్దలు గతాన్ని విస్మరించి, స్పర్థలు విడవాడి ఆంధ్రనాయకులంతా ఒకచోట సమావేశమై కాంగ్రెసు పునర్జీవనానికి కృషి చేయాలని నా వినతి"

రేడియో

ఫిబ్రవరి 8 శుక్రవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా 7 15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా మ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా 1-50 తెలుగున వా 2 మద్రాసు (బి) వరె 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు

సా 5 30 అదేవర్తి పిరాపాటి శాదవ్యరం 6 10 సాయిక ప్రకటనలు వాతావరణము 6 20 గీతమంజరి (బి) 6-30 గ్రామముల కార్యక్రమం 7 తెలుగున వా 7 15 గ్రామముల కార్యక్రమం 7 30 సంగీత కచేరి 7-45 జాతీయం చేయడములో పారక వారకములు సర్దార వల్లభభాయి పటేల్ సంగీతం పాల్గొనువారు ఎ వి సుబ్బారావయ్య ఏ హెచ్ సీతారామశాస్త్రి 8 వారదగానసిరి హరికథా కాలక్షేపం 9 ఆంగ్లమున వా 9-15 అవధూత కీర్తనలు 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతమున వా 7 30 పి కె రాజలక్ష్మి 8 ఆంగ్లమున వా

మ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 మహాలక్ష్మిసంగీతం (బి) 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా 1-50 పిరిం సంగీతం (బి) 2 10 (బి) వరె 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు 4 30 పాశ్చాత్య సంగీతం (బి)

సా 5 30 ఎన్ జయలక్ష్మి 5-45 ఎన్ రామమూర్తి 6 ఆంగ్లమున వా 6 10 సాయిక ప్రకటనలు వాతావరణము 6 20 ఎన్ వరప్రసాదు 7 సాయంత్రం (బి) 7 30 కిశోరులు 7 45 జగత్ప్రసిద్ధ కవులు 8 అబిడ్ కరీంఖాన్ 8-15 పి త్రి క కయ్యార్ పిల్లి 9 ఆంగ్లమున వా 9-15 ఆంగ్లమున ప్రసంగం 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా ఉదయగానము (బి) 7 30 (ఎ) వరె

మ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 గీతమాలిక (బి) 1 30 ఆంగ్లమున వా 1-40 పిరిం సంగీతం (బి) 1 50 తెలుగున వా 2 జమిలిన్ వింధ్యవిద్యాసంఘం 2 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు

సా 5 30 (ఎ) వరె 6 20 కిశోరులు 6 30 గ్రామముల కార్యక్రమం 7 తెలుగున వా 7-15 గ్రామముల కార్యక్రమం 7 30 కన్నడ మున ప్రసంగం 7 45 (ఎ) వరె 8 తమిళమున హాస్యనాటిక 8 15 (ఎ) వరె 9 30 శ్రోతలకోసం పాటలు (బి) 10 మల్లారావు దీక్షితర్ కృతులు 10 30 ముగింపు

హైదరాబాద్

ఉ 7 తెలుగున వా 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7 20 తంగమ్మాళ్ 7 50 తుమియా (బి) కె ఆంగ్లమున వా 8 15 ప్రేమాంజలి (బి) 8 30 మహామూర్ బేగ్ 8 50 కె ఎం దొమింగో

మ 12 30 పర్మిగానే (బి) 1 వయొలిన్ 1 30 ఆంగ్లమున వా 1 40 సంగీతమరు (బి) 1-50 తెలుగున వా

సా 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా 6 10 సాయిక ప్రకటనలు 6-20 హెచ్ శ్రీ గమ్మాళ్ 6 45 గ్రామసీమ 7 తెలుగున వా 7 15 గ్రామసీమ 8 15 వారి సమీక్ష కె వి వరమహంస 8 30 మహాబూబ్ ఖాన్ 8 45 ఇక్బాల్‌ఖాన్ 9 ఆంగ్లమున వా 9 15 హిందీలో వా 9 30 శ్రీవత్సలో రమణీయమటాలు వాటిక రచన మువిమాల